

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

బుధవారం 1 అక్టోబర్ 2025


పేజీలు 12




పాఠకులకు,
ప్రేక్షక మహాశయులకు
మహర్నవమి,
ఆయుధపూజ
శుభాకాంక్షలు











## శోభాయమానంగా స్నపన తిరుమంజనం


వివరాలు 8లో












## చంద్రప్రభ వాహనంపై నవనీత కృష్ణుడు..

శ్రీవారి వేడుకలు చూసి తరించిన భక్తులు


8లో..






తిరుమల శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలలో ఏడో రోజు మంగళవారం రాత్రి శ్రీ మలయప్పస్వామివారు చంద్రప్రభ వాహనంపై నవనీత కృష్ణుడి అలంకారంలో భక్తులను కటాక్షించారు.

## డిజిటల్‌బుక్ క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరించిన తడ సర్పంచ్ కెలవి ఆర్ముగం




4లో

## దుర్గాదేవిగా శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి దేవి



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారండిఆర్ అండ్ కండ్రిగ అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరీ దేవి దుర్గాష్టమిని పురస్కరించుకొని తొమ్మిదవ రోజు దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. కార్యనిర్వాహకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఇదే రీతిలో జిటికండిగ గ్రామ సమీపంలో వెలసి ఉన్నశ్రీ మూలస్థానమ్మ దేవి దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదవరోజు దుర్గాదేవిఅవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

## ఎంపీ మిథున రెడ్డి బెయిల్ రావడంపై పూజలు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరం గ్రామదేవత బంగార మ్మ ఆలయం వద్ద రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి బెయిల్ రావడంపై ఎంపీపీ లతా బాలాజీ యువసేన ఆధ్వర్యంలో కార్వేటి నగరంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ బంగారమ్మ బంగారమ్మ దేవస్థానం నందు 101 కొబ్బరికాయలు కొట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో అభిమానులు పాల్గొన్నారు

## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరంలో వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయంలో స్వామివారికి పాలు పెరుగు తేనె చందనం పసుపు కొబ్బరి నీళ్లతో అభిషేకించారు. భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఆలయం దర్శించుకున భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రామ్ శెట్టి రాజశేఖర్, కమిటీ సభ్యులు రాధాకృష్ణ యాదవ్, వినయ్, గోవింద స్వామి, తులసి, సెల్వీ, అమరావతి కమిటీ సభ్యులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన బోడె రామచంద్ర యాదవ్



**పుంగనూరు, మేజర్ న్యూస్:** బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ స్వగృహంలో దసరా మహోత్సవాల సందర్భంగా గత ఏడు రోజులుగా బోడె రామచంద్ర యాదవ్ దంపతులు నిర్వహిస్తున్న పూజా కార్యక్రమంలో మంగళవారం దుర్గాష్టమి సందర్భంగా దుర్గామాతను ప్రత్యేక పుష్పాలతో అలంకరించి వేద పండితుల చేత ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహించారు. పూజ కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థ,అన్నదాన ప్రసాదాలను అందజేశారు.

## నృత్య కళాకారులకు ఆర్థిక సహాయం



**కుప్పం, మేజర్‌న్యూస్:** దళిత నృత్య కళాకారులను కొత్తపేట యూనిట్ ఇంచార్జ్ అప్పు ముఖేష్ అందుకొన్నారు.కుప్పం మున్సిపాలిటీ వడ్డపల్లి డాన్స్ మాస్టర్ నాగరాజు ఆధ్వర్యంలో త్వరలోనే బెంగళూరులో డాన్స్ పోటీలో పాల్గొనున్నారు.ఈ యొక్క ప్రోగ్రాంలో పాల్గొనడానికి వారికి సరైన వసతులు లేదని కొత్తపేట ఇంచార్జ్ అప్పుకి తెలపడంతో ఆయన వారికి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ ప్రోగ్రాం డాన్సులో విజయం సాధించాలని అలాగే చదువులో కూడా విజయం సాధించాలని భవిష్యత్తులో మీరందరూ మంచి స్థాయికి వెళ్లాలని ఇంకా ఏదైనా సమస్య ఉంటే తన తెలపాలని వారికి అప్పు సూచించారు.

## పాల సముద్రం మండలంలో పర్యటించనున్న ఎమ్మెల్యే మరియు ఎంపీ

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** పాలసముద్రం మండలం అయ్యప్ప రాజు కండ్రిగ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్ర మానికి ప్రభుత్వ విప్ మరియు గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డా. వి.యం. థామస్ పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ల ప్రసాద్ రావు ఉదయం 9:30 నిమిషాలకు అయ్యప్ప రాజు కండ్రిగ గ్రామం, ఎస్‌కెఆర్ పురం పంచాయతీ, అదేవిధంగా వనదుర్గాపురం పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయనున్నారు అదేవిధంగా గ్రామంలో నిర్మించిన సిమెంట్ రోడ్డు సంబంధించి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఒక ప్రకటనలు తెలిపారు.

### అంగన్‌వాడీ, ఆశా వర్కర్ల సమస్యలపై

# స్పందించిన కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ

### తిరుపతి ఎంపీ గురుమూర్తి ప్రశ్నకి సమాధానం



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** అంగన్‌వాడీ వర్కర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అలాగే సెర్ప్, మెప్మా పథకాలలో పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్స్ సమాజ సేవలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారికి పనికి తగిన పారితోషికం కల్పించాలని, కనీస వేతన చట్టం అమలు చేయాలని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ఫిబవరిలో జరిగిన పార్లమెంట్ సమావేశాలలో జీరో అవర్ ద్వారా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. వీరు తీవ్ర అసమానతలకు గురవుతున్నారని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రతాప్ రావ్ జాధవ్ సమాధానం ఇచ్చారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ప్రస్తుతం అంగన్‌వాడీ కార్యకర్తలకు నెలకు రూ.4,500, అంగన్‌వాడీ సహాయకులకు రూ.2,250 గౌరవ వేతనం చెల్లిస్తున్నట్లు, అదనంగా కార్యకర్తలకు రూ.500, సహాయకులకు రూ.250 ప్రోత్సాహకం అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాలు తమ వనరుల మేరకు మరింత గౌరవ వేతనం అదనంగా చెల్లించవచ్చని తెలియజేశారు.అలాగే, సూపర్వైజర్ పోస్టుల్లో 50 శాతం అంగన్‌వాడీ కార్యకర్తలు, 50 శాతం అంగన్‌వాడీ సహాయకులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని రాష్ట్రాలకు సూచించినట్లు తెలిపారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన కింద రూ.2 లక్షల లైఫ్ ఇన్సూరెన్స్, ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన కింద రూ.2 లక్షల ప్రమాద భీమా, పాక్షిక వైకల్యం కోసం రూ.1 లక్ష బీమా కవరేజ్ అందజేయబడుతోందని పేర్కొన్నారు.60 ఏళ్లు నిండిన వారికి పెన్షన్ అందించేందుకు ప్రధానమంత్రి శ్రమయోగి మాన్‌ధన్ పథకంలో నమోదు చేయాలని రాష్ట్రాలకు సూచించారని చెప్పారు. అదనంగా, అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులకు ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా కవరేజ్ విస్తరించబడిందని తెలిపారు. సంవత్సరానికి 20 రోజుల సాధారణ సెలవులు, గర్భస్రావానికి 45 రోజుల సెలవు, 180 రోజుల ప్రసూతి సెలవు, రెండు సెట్ల యూనిఫాంలు కూడా అందజేస్తున్నారని పేర్కొన్నారు.

# మిథున్‌రెడ్డికి బెయిల్ మంజూరు పట్ల సంబరాలు



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** రాజంపేట పార్లమెంట్ సభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరు కావడం పట్ల మంగళవారం మండల కేంద్రమైన వెదురుకుప్పంలో వైసీపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. న్యాయం గెలిచిందంటూ నినాదాలు చేశారు. టపాకాయలు కాల్చి సంతోషాన్ని వ్యక్తం చేశారు. 71 రోజుల తర్వాత సోమవారం ఏసీబీ కోర్టు మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరు చేయడంతో న్యాయం గెలిచిందని సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మండల వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

### తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న టువంటి యూని యన్ కార్మికుల సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనశక్తి విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తోట అశోక్ కుమార్ కు స్పష్టం చేశారు.మంగళవారం రాష్ట్ర అధ్యక్షుడు తోట అశోక్ కుమార్ యూనియన్ నాయకులతో కలిసి ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే.. కార్మికులకు ఏ చిన్న సమస్య వచ్చినా తాను వెంటనే స్పందించి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కోశాధికారి ఎస్. పవన్ కుమార్, జాయింట్ సెక్రెటరీ ఐ.వెంకటాద్రి, డిస్కం అధ్యక్షులు రామానాయుడు ధర్మేంద్ర, కార్యదర్శి కిరణ్ కుమార్,యూనియన్ సభ్యులు హర్షవర్ధన్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాజశ్యామలదేవి అలంకరణలో దుర్గాదేవి



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** రామచంద్రపురం మండలంలోని రాయల చెరువులో వెలిసియున్న శ్రీ శక్తి పీఠం నందు మంగళవారం శ్రీ దశమహావిద్యా దేవతల దివ్యోత్సవములు తొమ్మిదవ రోజు కుర్తాళం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాధీశ్వరి మాతాజీ శ్రీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి. శ్రీ రాజశ్యామలా దేవికి విశేష పంచామృత అభిషేకం, హోమం మరియు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం శ్రీ మరకత శక్తికాళీ దేవికి శ్రీ రాజశ్యామలా దేవి రూప అలంకరణలో, విశిష్ట పూజ, హోమము, పూర్ణాహుతి నిర్వహించారు. స్త్రీమూర్తులకు సువాసిని పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేశ విదేశాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని గురువుల, దేవతల అనుగ్రహమును పొందారు. అందరికీ అన్న ప్రసాద వితరణ చేయడము జరిగినది. సాయంత్రం కళాకారులచే గాన కచేరి, జగద్గురువుల దివ్య సమక్షంలో పూజ్యశ్రీ మాతాజీ వారిచే శ్రీ మరకత శక్తికాళీ దేవికి శ్రీ రాజశ్యామలా దేవి రూప అలంకరణలో దర్బారు సేవా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శక్తి పీఠం ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాహకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దుర్గాదేవి అవతారంలో నైనేరమ్మ



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలోని డీఎం పురం పాత దేరాకండిగా వద్ద వెలసిన శ్రీశ్రీశ్రీ నైనే రమ్మ దేవస్థానం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమం ఉభయ దారులుగా పొంగాల సుబ్రహ్మణ్యం ఎక్స్ ఆర్మీ , భారతీ దంపతులు అమ్మవారికి మంగళ ద్రవ్యాలు పట్టు వస్త్రాలు సమర్పించడం అయినది పూజా అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఆనందుడు భాస్కర్ వాసు పవన్ అంగన్వాడీ కార్యకర్తలు అమరావతి వరలక్ష్మి రాము మాధవులు ఆలయ అర్చకులు ఏలుమలై తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ నెల విజయశ్రీకి సన్మానం



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,పార్థసారథి దంపతులను టిడిపి నేత కట్టా వెంకటరమణారెడ్డి ఘనంగా సన్మానించారు. శరవన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాయుడుపేట పట్టణంలోని గ్రామదేవత శ్రీ పోలేరమ్మ కు మంగళవారం ఎమ్మెల్యే దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నేత కట్టా వెంకటరమణారెడ్డి ఎమ్మెల్యే దంపతులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి బెయిల్ మంజూరుపట్ల వైకాపా నేతల హర్షం



**శాంతిపురం, మేజర్ న్యూస్:** రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డికి ఏసీబీ కోర్టులో ఊరట దక్కింది. లిక్కర్ కేసులో ఆయనకు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. జులై 19న విచారణకు వెళ్లిన ఎంపీని అధికారులు అరెస్ట్ చేసి రాజమండ్రి జైలుకు తరలించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఆయనకు మధ్యంతర బెయిల్ వచ్చింది. ఓటింగ్ అనంతరం ఆయన తిరిగి జైలుకు వెళ్లారు. ఇప్పుడు మరోసారి బెయిల్ మంజూరు కావడంతో వైసీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు వారిలో వైయస్సార్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కే కోదండరెడ్డి వైయస్సార్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చక్రపాణి రెడ్డి మండల పార్టీ కన్వీనర్ బుల్లెట్ దండపాణి సోమరాంరెడ్డి ఆనందరెడ్డి మురళీమోహన్ రెడ్డి గజ్జల రమేష్ చలపతి మంజునాథ్ రెడ్డి నగేష్ శ్రీరాములు మంజు అమర రామచంద్ర భాస్కర్ రెడ్డి జ్ఞానేంద్ర శాంతిపురం మండల వైయస్సార్ నాయకులు ఉన్నారు. సోమవారం జైలు నుండి విడుదల అయ్యారని తెలిపారు.

## పురవీధుల్లో ఊరేగిన ద్రౌపతి దేవి



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన ద్రౌపతి సమేత ధర్మరాజు లా ఆలయంలో నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా దుర్గాదేవి అమ్మవారి అలంకరణ చేశారు. ఆలయం వద్ద రుసేంద్ర నాథ్ రెడ్డి వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అభిషేకం మరియు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం కృష్ణవేణి దామోదరం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ దుర్గా దేవి అలంకరణతో పురవీధుల్లో ఊరేగింపు భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు కర్పూర హారతి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రవి యాదవ్, ప్రధాన కార్యదర్శి గౌతమ్ రాజు, ఉపాధ్యక్షులు రవి రెడ్డి, కోశాధికారి లక్ష్మీపతి మొదలియార్, ఉప కోశాధికారి సాయి రాయల్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైకాపా ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా చింత రాజేంద్ర

**- మాజీ ఎమ్మెల్యే బియ్యపు ఘన సన్మానం**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన చింత రాజేంద్ర శ్రీకాళహస్తి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డిని కలిసి పూలమాలతో సన్మానించారు. అనంతరం ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా నియామక మైన చింత రాజేంద్రన్ మాజీ శాసనసభ్యులు వారు సన్మానించి పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యలకు నిత్యం పోరాటాలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, తొట్టంబేడు మండల అధ్యక్షుడు కోగిలి సుబ్రహ్మణ్యం, కప్పల మురళి, వీరేంద్ర, కిరణ్, నాగరాజ్, డేనియల్, సుబ్రహ్మణ్యం, వెంకటయ్య, బాల గురవయ్య, ఆనంద్, అంకయ్య, పూడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మోకాలి తుంటి కీళ్లు మార్పిడి శస్త్ర చికిత్స - డాక్టర్ దినేష్ మనీ



**పలమనేరు మేజర్ న్యూస్ :** పట్టణంలో ఇప్పుడు బెంగళూరు మణిపాల్ హాస్పిటల్ వర్తూర్ రోడ్డు ఎముకల శస్త్ర చికిత్స నిపుణుల ద్వారా ఓ పి డి సేవలు ప్రతి నెల మొదటి శుక్రవారం నిర్వహించబడును. ఇందులో మోకాలి, తుంటి కీళ్ళు మార్పిడి శస్త్ర చికిత్స ఆర్థోస్కోపీ సర్జరీ, క్రీడా గాయాలు వెన్నుముక, నరముల సమస్య ఉన్నవారు డాక్టర్ దినేష్ మనీ ని సంప్రదించవచ్చునన్నారు. ప్రతినెలా మొదటి శుక్రవారం అందుబాటులో ఉంటారు. 3-10-2025 సమయం: సాయంకాలం4:00 నుండి6:00 గంటల వరకు అందుబాటులో ఉంటారు. స్థలం సాయి హెల్త్ కేర్, డయాగ్లోసిస్ సాయి నగర్, మదనపల్లి రోడ్డు అపాయింట్మెంట్ కొరకు సంప్రదించండి: ఆర్. కిరణ్ 9986456234, నోబెల్ కుమార్:7729960664 ఫోన్ చేసి సంప్రదించాలన్నారు.

## ఖాదీ సంత ను విజయవంతం చేద్దాం

**- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అశోక్ రాజు**



**తిరుపతి, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, ఈ నెల 2 వ తేదీన మహాత్మా గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఏర్పాటు చేయబోతున్న ఖాదీ సంతను విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆత్మ నిర్భర్ భారత్ కమిటీ జోనల్ ఇన్చార్జి కె అశోక్ రాజు అన్నారు. ఈ సందర్భంగా ఖాదీ సంత యొక్క పోస్టర్, ప్రచార రథాన్ని ప్రారంభోత్సవం కూడా చేయడం జరిగింది. బాపూజీ ఆశయమైన స్వచ్ఛ భారత్, చేనేత, ఖాదీ, హస్తకళల సమృద్ధిపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, చేనేతకారులు, హస్తకళాకారులు, సేంద్రియ ఉత్పత్తులు, స్థానిక వస్తువులు, ఖద్దరు /నూలు వస్త్రాల ప్రోత్సహించడానికి, అక్టోబర్ 02, 03 తేదీలలో తిరుపతిలోని, త్యాగరాజ మండపం నందు ఖాదీ సంతను ఏర్పాటు చేస్తున్నామని తెలియచేయడానికి సంతోషిస్తున్నాము. అలాగే మహిళలు, వీధి వ్యాపారులు, వృద్ధులు తదితర వర్గాల సంక్షేమార్థం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల గురించి లబ్దిదారులకు తెలియజేయడానికి ప్రభుత్వ శాఖల స్టాళ్లు కూడా ఏర్పాటు చేయబడుతున్నాయి అని కె అశోక్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ మాట్లాడుతూ 'మీ కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో కలిసి ఈ సంతలో పాల్గొని, చేనేత, చేతివృత్తులు, స్వదేశీ వస్తువులను ప్రోత్సహించి, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంలో భాగస్వాములు కావాలని హృదయ పూర్వకంగా ఆహ్వానిస్తున్నాము' అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధుసూదన్, జిల్లా ఉపాధ్యక్షులు వేదవతి మరియు ప్రశాంతి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నరేష్ బాబు, జిల్లా కార్యదర్శి హరినాథ్ రెడ్డి, జిల్లా ఐటి కన్వీనర్ రెడ్డి బాబు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నవీన్, మండల అధ్యక్షులు దీపక్, ఈశ్వర్, bjp నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీసరస్వతిదేవి అలంకరణలో శ్రీశక్తి చాముండేశ్వరీ దేవి



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట వద్ద గల శ్రీశక్తి చాముండేశ్వరి దేవి దేవాలయములో సోమవారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, అలంకారం, హోమం, మధ్యాహ్నం అన్నదానం చేశారు. ఈ యొక్క కార్యక్రమాలకు ఉభయదారులు మాధవి, వెంకటరామి రెడ్డి, శైలజ, రాజగోపాల్, అనిత, నాగరాజ,ఎన్ వి నారాయణ, శాంత, లీలావతి, భాస్కర్, విష్ణుచంద్ర మూర్తి, అన్నపూర్ణ, సునీత, కిరణ్ కుమార్ రెడ్డి,గోవింద రెడ్డి,టి.మంజుల, పి.గౌతమి, ఉమేష్, బి.మంజుల, బాలాజీ, ఇ ఆర్.అనురాధ, పి.సుజన, లోకేశ్వర్ రెడ్డి,సి.పుష్పలత,సుధాకర్ రెడ్డి, దంపతులు, ఉభయదారులుగా కార్యక్రమములు నిర్వహించడమైనది. ఈ సరస్వతి దేవి అలంకారము సందర్భంగా శ్రీ కోదండరామ హైస్కూల్ యడ్ మాస్టర్ సురేంద్ర బాబు,మల్లంగుంట యడ్ మాస్టర్ మధు ముఖ్య అతిథులుగా విచ్చేసినారు. స్కూల్ చిన్న పిల్లలకు సురేంద్ర బాబు పెన్నులు గిఫ్ట్‌గా సుమారు 500 పెన్నులు ఇచ్చి పిల్లలకు పంచిపెట్టడమైనది. టిడిపి ఉమ్మడి చిత్తూరు జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ శివకోటి రెడ్డి విచ్చేయడమైనది. ఉభయ దారులకు ముఖ్య అతిథులకు ఆలయ ధర్మకర్త బిరుదాల భాస్కర్ రెడ్డి దగ్గర ఉండి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలకడమైనది. భక్తులకు ఏర్పాట్లు అన్ని ఆలయ ధర్మకర్త బిరుదాల భాస్కర్ రెడ్డి దగ్గర ఉండి ఏర్పాట్లు చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త,ఆలయ పురోహితులు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దుర్గ దేవి అలంకారంలో చౌడేశ్వరి దేవి



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని చదళ్ల గ్రామంలో వెలిసిన శ్రీ సప్తమాతృక సమేత చౌడేశ్వరి దేవి ఆలయంలో నవరాత్రి ఉత్సవాల అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఆలయ వ్యవస్థాపకులు శ్రీ ఎన్ వేణుగోపాల్ రెడ్డి ఉషశ్రీ దంపతులు ఆధ్వర్యంలో జిల్లాలో ఎక్కడా లేనంత వైభవంగా అహోరాత్ర హోమాలు పూజలు నిర్వహించబడుతున్నాయి. మంగళవారం శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారిని శ్రీ దుర్గా దేవి అలంకరణలో అత్యంత వైభవంగా ప్రతిష్ఠించారు వేద పండితులు ఉదయం నుంచి అమ్మవారి ఆలయంలో వేద పారాయణ దుర్గాదేవి సూక్త హోమాలను నిర్వహించారు. శ్రీ దుర్గా దేవి అలంకరణలో శ్రీ చౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకునేందుకు పుంగనూరు పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుంచి వందలాదిమంది మహిళా భక్తులు తరలివచ్చారు. అమ్మవారికి కుంకుమార్చన దుర్గా మహా మంత్ర జప నివేదన కార్యక్రమంలో మహిళ భక్తులు పాలుపంచుకున్నారు. భక్తులకు ఎన్విఆర్ ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ జరిగింది. సాయంత్రం జరిగిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి నాట్యకళా మండలి వారి ఆధ్వర్యంలో శ్రీ సాసవలి చిన్నమ్మ కథ హాస్య నాటకం ప్రేక్షకులను అబ్బురపరిచింది. కళాకారులను ట్రస్ట్ వ్యవస్థాపకులు వేణుగోపాల్ రెడ్డి శాలువా జ్ఞాపికాలతో సత్కరించారు. సాయంత్రం పూజలు అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమాలలో చౌడేశ్వరి దేవి ట్రస్ట్ సభ్యులు చదల్ల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇద్దరు గంధపు స్మగ్లర్ల అరెస్ట్

**-మూడు గంధపు బిళ్లలు,కటింగ్ సమాగ్రి స్వాధీనం**



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్ :** గంధపు చెట్టును నరుకుతున్న ఇద్దరు స్మగ్లర్లను అరెస్టు చేసి వారి నుంచి మూడు గంధపు దుంగల బిల్లలు, కటింగ్ సామాగ్రి తో పాటు ద్విచక్ర వాహనాన్ని(ఏపీ 40 హెచ్ కె 2316) స్వాధీనం చేసుకున్నట్లు తిరుపతి సర్కిల్ అటవీ క్షేత్ర అధికారి (ఎఫ్ఆర్ఓ) సుదర్శన్ రెడ్డి తెలిపారు. మంగళవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ..29వ తేదీ సోమవారం తమకు అందిన రహస్య సమాచారం మేరకు తిమ్మినాయుడుపాలెం సెక్షన్ సిబ్బంది కలిసి ఉదయం 11 గంటలకు నగరవనం వద్ద చెకింగ్ చేస్తున్న సమయంలో ఇద్దరు వ్యక్తులు గంధపు చెట్టును నరుకుతుండగా వారు గమనించి స్మగ్లర్లను చుట్టుముట్టి పట్టుకోవడం జరిగిందన్నారు. పట్టుకున్న గంధపు బిళ్ళల విలువ సుమారు మూడు లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు.దీనిపై అటవీ అధికారులు అక్రమ రవాణాగా గుర్తించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారని ఆయన పేర్కొన్నారు.ఈ దాడిలో తిమ్మినాయుడుపాలెం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఆర్ఎస్.చైతన్య, అలిపిరి బీట్ ఎఫ్బిఓ ఏ.ఎల్.కిషోర్ కుమార్, మంగాపురం ఎడిసి సురేష్, ప్రొటెక్షన్ వాచర్ శివకుమార్, జంగిల్ బుక్ వాచెస్ బి చందు తో పాటు.. సహాయక చర్యలు చేసే బృందం పాల్గొన్నారు.

## జీవిత ఖైదు యుగంధర్ కు బంగారు పథకం



**ఏర్పేడు మేజర్‌న్యూస్ :** మండలంలోని జంగాలపల్లి గ్రామానికి చెందిన యుగంధర్ కడప సెంట్రల్ జైల్లో జీవిత ఖైదు అనుభవిస్తున్నారు. శిక్ష అనుభవిస్తూనే చదువు మీద ధ్యాసతో పోలీసులు సహకారం తో 4 డిగ్రీలు, 3 పీజీలు చేశారు. బిఏ పరీక్షల్లో 8.2 పాయింట్లు సాధించి రెండు తెలుగు రాష్ట్రాల్లో మొదటి స్థానం సాధించాడు. మంగళవారం హైదరాబాదులో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దూర విద్య యూనివర్సిటీ 26 వ స్నాతకోత్సవంలో బంగారు పతకం, బుక్ ప్రైజ్ అవార్డును అందుకున్నారు.

## ట్రస్ట్ బోర్డు చైర్మన్ కలిసిన జనసైనికులు



**పెళ్లకూరు మేజర్‌న్యూస్ :** పెళ్లకూరు విచ్చేసిన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవ స్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టే సాయి ని మండలంలోని జనసేన నాయకులు మర్యాద పూర్వకంగా కలిసారు.చైర్మన్ గా పదవి చేపట్టిన తర్వాత మొదటి సారి పెళ్లకూరు మండలంలో పర్యటించిన కొట్టే సాయి ని సూళ్లూరుపేట నియోజక వర్గ ఇంచార్జీ ఉయ్యాల ప్రవీణ్ గారి ఆదేశాల మేరకు జనసేన పార్టీ మండల అధ్యక్షుడు విజయ్ మల్లాం ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారిని శాలువాతో సత్కరించి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయుడుపేట మండల అధ్యక్షులు ఏ.ఎం.సి డైరెక్టర్ గిండి సతీష్, ప్రెసిడెంట్ బాబు శెట్టి, ఏ.ఎం.సి డైరెక్టర్ కేశవ రెడ్డి,జనసేన నాయకులు కుంపటి శ్రీను, సందీప్, ఉపేంద్ర, కళ్యాణ్, కార్తీక్, ప్రభు, మున్నా, వెంకటేష్, సుమన్ రెడ్డి,సుధీర్, వెంకటేశ్వర్లు, విజయ్, ప్రవీణ్, హర్ష, బాలాజీ, జీవన్, అభిరామ్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# నాగమల్లి దుర్గాప్రసాద్‌కు ముక్కంటి సేవా భాగ్యం దక్కేనా



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో మంచికి మారు పేరు. వివాద రహితులు. సామాజిక సేవకు నిర్వచనం... ఆధ్యాత్మిక భావాలు వందలాది మంది యువత అనుచర గణం... శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి నమ్మిన బంటు, తెలుగుదేశం పార్టీ యువ నేత మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నాగమల్లి దుర్గా ప్రసాద్‌కు శ్రీకాళహస్తీశ్వరస్వామి సేవాభాగ్యం దక్కుతుందో..? లేదో..? వేచి చూడాలి. శ్రీకాళహస్తి పట్టణం కొండమిట్ట ప్రాంతానికి చెందిన నాగమల్లి దుర్గాప్రసాద్ కుటుంబం 2010 సంవత్సరంలో టిడిపిలో చేరారు. ఆది నుంచి బొజ్జల కుటుంబం వెన్నంటే నడుస్తూ టిడిపిలో అంచలంచలుగా ఎదిగారు. తెలుగు దేశంపార్టీ పట్టణ యువత అధ్యక్షుడిగా ఉన్నప్పుడు టిడిపి వైపు యువత నడిచేలాపార్టీ అభివృద్ధికి విశేషం గా కృషి చేశారు. అనంతరం 2014 సంవత్సరంలో కౌన్సి లర్‌గా పోటీ చేసి భారీ మెజారిటీతో గెలిచి వార్డు అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. వీరి కుటుంబం చాలా కాలంగా సామాజిక సేవా కార్య క్రమాలు చేస్తోంది. శ్రీకాళహస్తిలో కొవిడ్ సమయంలో నాటి టిడిపి నియోజకవర్గం ఇన్చార్జ్ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలు మేరకు శ్రీకాళహస్తి పట్టణంలో ఆయన సొంత వార్డులో చేసిన సేవా కార్యక్ర మాలు నేటికీ ఆ ప్రాంత ప్రజలు నెమర సుకుంటున్నారు. బీసీ వర్గానికి చెంది అన్ని సామాజిక వర్గాల్లో స్నేహితులు, అనుచరగణం ఉంది. అనతికాలంలో ఈయన ఎమ్మెల్యే బొజ్జలకు నమ్మినబంటుగా మారారు. నాటి నుంచి నేటి వరకు బొజ్జల కుటుంబానికి నమ్మినబంటుగా పార్టీకి వీరవిధేయుడుగా ఉంటూ బొజ్జలకుటుంబం చేపట్టే ప్రతి కార్యక్రమంలో దుర్గా ప్రసాద్ పాల్గొంటుంటారు. ఎమ్మెల్యే జన్మదిన వేడు కలు, వారి కుటుంబసభ్యుల జన్మదిన వేడుకలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు జన్మదినాలకు పట్టణంలో పలు ప్రాంతాల్లో అన్నదానాలు, భారీ కేక్‌లు కట్ చేస్తుంటారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముక్కంటి ఆలయ ధర్మ కర్తల మండలి ఏర్పాటుకు సంబంధించి ప్రభు త్వం ముందుకు రావడంతో నాగమల్లి పేరు బలం గా వినబడుతోంది. ముక్కంటి ఆలయ పాలకమండలి లో ఈయనకు తప్పకుండా స్థానం కల్పిస్తారని పార్టీ శ్రేణులు, ఆయన మిత్రులు, శ్రేయోభిలాషులు గట్టిగా భావిస్తున్నారు. ఈ మండలి కసరత్తు దాదాపు పూర్తయిందని కూటమి నేతలు చెబుతున్నారు. ఈయనకు మండలిలో స్థానం కల్పిస్తే టిడిపికి మరింత బలం చేకూరుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నాగమల్లి దుర్గాప్రసాద్‌కు ముక్కంటి సేవాభాగ్యం దక్కాలని శ్రీకాళహస్తి పట్టణ ప్రజలు ఆశిస్తున్నారు.

# చిట్టమూరమ్మ ఆలయంలో దసరా మహోత్సవాలు

## భక్తిశ్రద్ధలతో సహస్రనామ, కుంకుమ పూజ

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన చిట్టమూరమ్మ ఆలయంలో దసరా



మహోత్సవాలు భక్తశ్రద్ధలతో అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదో రోజైన మంగళవారం దుర్గాష్టమి సందర్భంగా చిట్టమూరమ్మ ఎరుపు రంగు పట్టువస్త్రాలు ధరించి దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ప్రాతఃకాల పూజలు, సామూహిక కుంకుమార్చనలు, లలితా సహస్రనామాలు, హోమాం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు, స్థానిక పెద్దలు కుంకుమ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్థానికులు పెద్ద ఎత్తున తరలివచ్చి చిట్టమూరమ్మను దర్శించుకోగా ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.

# సూర్య, చంద్రులపై కల్యాణ వేంకటేశ్వరుని విహారం

**భక్తులకు కనువిందు చేసిన ఊంజల సేవ..**
**స్వామి వారికి భక్తితో సారె తీసుకువచ్చిన భక్తులు**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తుమ్మలగుంట కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో ఏడవరోజు మంగళ వారం ఉదయం కల్యాణ వేంకటేశ్వర స్వామి వారు అనంత తేజోమయుడుగా సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శన మిచ్చారు. బ్రహ్మోత్సవాలలో ఎంతో విశిష్టమైన సూర్యప్రభ వాహనంపై స్వామిని దర్శించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. సమస్త లోకాలకు, ప్రాణులకు వెలుగును అందించే ఆ సూర్య భగవానుడిని తన వాహనంగా చేసుకున్న బ్రహ్మాండ నాయకుడుకి భక్తులు కర్పూర హారతులు పట్టి తమ మొక్కులు తీర్చుకున్నారు. సూర్యునిపై విహరించే దేవదేవుని దర్శనార్థం వచ్చిన భక్తులు గోవిందనామ స్మరణల మధ్యన సూర్యప్రభ వాహన సేవ వైభవంగా సాగింది.



**చంద్రునిపై చల్లనయ్య దీవెనలు...** సమస్త భూ మండలానికి ప్రత్యక్ష దేవతలుగా కనిపించే సూర్య, చంద్రులను వాహనాలుగా చేసుకున్న దేవదేవుడు భక్తులకు అభయహస్తంతో ఆశీస్సులు అందించారు. ఉదయం సూర్య నిపై అత్యంత తేజస్సుతో దర్శనమిచ్చిన స్వామి వారు రాత్రికి చంద్రునిపై కొలువుదీరి చల్లనయ్యగా భక్తులు అందరికీ చల్లని దీవెనలు అందించారు. చంద్రునిపై విహరించే స్వామిని దర్శించేందుకు వచ్చిన భక్తులు తమ మనసులోని కోర్కెలు చెప్పుకున్నారు.



**చిరుజల్లుల మధ్యన సూర్యప్రభవాహన సేవ**

సూర్యప్రభ వాహన సేవ ఆరంభం నుంచే చిరుజల్లులు కురవడంతో ఆ చల్లని వాతావరణంలోనే స్వామి వారి వాహనసేవ ముందుకు సాగింది. ఆలయం నుంచి సూర్యుని పై కొలువుదీరిన స్వామి వారి వాహనం బయలు దేరిన వ్వటి నుంచే వర్షం కురవడంతో ఛత్రం నీడలో స్వామి వారు భక్తులకు దర్శనమిస్తూ ముందు కు సాగారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ, కుమారులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి, సోదరుడు చెవిరెడ్డి రఘునాథరెడ్డి, చెవిరెడ్డి మంజుల దంపతులు వాహన సేవలో పాలు పంచుకున్నారు. కాగా సూర్యప్రభ, చంద్రప్రభ వాహన సేవల్లో కళా బృందాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

**ప్రత్యేక ఆకర్షణగా విద్యుత్తు వెలుగులు....** బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ప్రధాన ఆలయంతో పాటు పరిసరాలు అన్నీ విద్యుత్తు వెలుగులతో ఆకట్టుకుంటున్నాయి. గ్రామ ముఖ ద్వారంవద్ద పద్మావతీ సమేత శ్రీనివాసుని విద్యుత్తు కటౌట్ ప్రత్యేకంగా భక్తులను ఆకర్షిస్తోంది. అలాగే తెలుగుతల్లి సర్కిల్, గ్రామంలోని వీధులన్నీ విద్యుత్తు వెలుగులు మధ్యన విరాజిల్లుతున్నాయి.



# స్మార్ట్ రేషన్ కార్డుల అందక లబ్ధిదారుల అవస్థలు

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన స్మార్ట్‌రేషన్ కార్డులు సకాలంలో అందక లబ్ధిదారులు కష్టాలు పడుతున్నారు. ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను సరఫరా చేసినప్పటికీ అధికారులు లబ్ధిదారులకు సకాలంలో అందించే చర్యలు చేపట్టలేదు. దీంతో స్మార్ట్ రేషన్ కార్డుల వల్ల లబ్ధి పొందాల్సిన వారు ఆందోళనకు గురవుతున్నారు. మండల కేంద్రంలోని 35 చౌక ధరల దుకాణాలు ఉన్నాయి. ఒక్కొక్క దుకాణాల పరిధిలో 10 నుండి20 స్మార్ట్ కార్డుల అందాల్సి ఉంది. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం డీలర్లు చేతుల మీదుగా స్మార్ట్ కార్డులను పంపిణీ చేయాల్సి ఉంది. అయితే రేషన్ దుకాణాల వద్ద లబ్ధిదారులు తమకు వచ్చిన స్మార్ట్ కార్డులను తీసుకున్న తర్వాత సచివాలయంలో వెళ్లి బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయాల్సి ఉంది. సచివాలయం వద్ద ఆన్లైన్ బయోమెట్రిక్ విధానం సర్వర్ అంతరాయం వల్ల లబ్ధిదారులు సకాలంలో తమ స్మార్ట్ కార్డులను పొందలేకపోతున్నారు. అదేవిధంగా మరికొంత మందికి స్మార్ట్ కార్డులు అందకపోవడంతో పలుమార్లు రేషన్ డీలర్ల




యాజమాన్యం చుట్టూ ప్రదర్శనలు చేస్తున్నారు. దీంతో డీలర్‌ను లబ్ధిదారులు ప్రశ్నించగా పొంతన లేని మాటలు చెబుతూ బాధ్యతారహిత్యంగా వ్యవహరిస్తున్నారని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమే పలుమార్లు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఇలాంటి ప్రయోజనం లేదంటూ లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా జిల్లా అధికారులు వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని సకాలంలో స్మార్ట్‌రేషన్ కార్డులు ఇప్పించి తమకు రేషన్ ఇప్పించాలని కార్డుదారులు కోరుతున్నారు.

# డిజిటల్‌బుక్ క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరించిన తడ సర్పంచ్ కెలవి ఆర్ముగం

**తడ, మేజర్‌న్యూస్:** అన్యాయానికి గురైన వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు అండగా నిలిచేందుకు, భరోసా కల్పించేందుకు వైఎస్ఆర్సిపి ఒక డిజిటల్ బుక్‌ను, క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేసింది. ఈ డిజిటల్ బుక్ ను మంగళవారం తడ పున్నమి రెస్టారెంట్ నందు తడ సర్పంచ్ మరియు మండల అధ్యక్షుడు కెలవి ఆర్ముగం నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఆవిష్కరించారు. తడ సర్పంచ్, మండల అధ్యక్షుడు కెలవి ఆర్ముగం మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి సూచనలతో, సూళ్లూరుపేట నియోజకవర్గం మాజీఎమ్మెల్యే, సమన్వయకర్త కిలివేటి సంజీవయ్య పిలుపుమేరకు ఈ డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ డిజిటల్‌బుక్ ముఖ్య ఉద్దేశం ఎవరినీ ఇబ్బందుల కు గురి చేసేందుకు కాదని ఎవరైనా ప్రభుత్వ అధికారులు గానీ అధికార పార్టీ నాయకులు కానీ వైసిపి పార్టీ కార్యకర్తలకు అన్యాయానికి గురి చేస్తే వారిని డిజిటల్ బుక్‌లో నమోదు చేయడానికి ఉపయోగిస్తామన్నారు. మండలంలో ఎవరిని ఉద్దేశపూర్వ కంగా మేము కక్షసాధింపులకు పాల్పడమని, న్యాయబద్ధంగా ముందు కెళ్తామని తెలిపారు. వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, నాయకులు అన్యాయా నికి గురైన కార్యకర్తలు వైఎస్ఆర్సిపి అధినేత జగన్ ప్రవేశపెట్టిన యాప్‌లోకి వెళ్లి డిజిటల్ బుక్‌లో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో తడ మండల వైఎస్ఆర్సిపి నాయకులు మాజీ ఎంపీటీసీ మురుగన్, ఎంపీపీ సి.రమేష్, వైసిపి పార్టీ వైస్ ప్రెసిడెంట్ రమేష్, యూత్ ప్రెసిడెంట్ తిరుమల, పెరియవట్టు సర్పంచ్ చిన్నప్పన్, ఇరకాం సర్పంచ్ గుణ, మాంబట్టు సర్పంచ్ రమణయ్య, ఎ.దొర రెడ్డి, నందా రెడ్డి, కామిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, తడ కండ్రిక సర్పంచ్ శశికుమార్, మహిళా అధ్యక్షురాలు సులోచన, జెడి.రాజు, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు రవి, మున స్వామి రెడ్డి, అండగుండల సర్పంచ్ సుధాకర్, వైఎస్పీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# సింహా వాహనంపై మూలస్థానమ్మ రాజసం

### రాజరాజేశ్వరిగా అమ్మవారు సాక్షాత్కారం

### పురవీధుల్లో ఊరేగింపు

### కర్పూర నీరాజనాలు సమర్పించిన మహిళలు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి గ్రామ దేవత మూలస్థాన ఎల్లమ్మ దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏడవ రోజు సింహా వాహానంపై రాజరాజేశ్వరిగా భక్తులకు అభయమిచ్చారు. రెడ్డివారిపల్లి సర్పంచ్ రేవతి ప్రకాష్‌రెడ్డి, మల్లయ్యపల్లికి చెందిన పసుపు దేవరాజులు, చంద్రగిరికి చెందిన పార్లపల్లి వంశస్తులు, సుమన్‌కుమార్, చిన్నరామాపురంకు చెందిన బొబ్బు పురుషోత్తంనాయుడు ఉభయ దాతలుగా వ్యవహరించి సింహా వాహనానికి కావాల్సిన వస్తు సామాగ్రిని సమకూర్చారు. దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం అమ్మవారికి ప్రధాన అర్చకులు అరుణసూరి సహా అర్చక బృందంతో కలిసి విశేష పూజలు నిర్వహించి అర్చనలు అభిషేకాలు చేశారు. అనంతరం అమ్మవారి ఆలయంలో పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం అమ్మవారు ఉత్సవ విగ్రహాన్ని ఆలయ అలంకార మండపానికి తీసుకువచ్చి సుగంధ ద్రవ్యాలతో శుభ్రపరిచి, పట్టు పీఠంబరాలతో అలంకరించి, గరాజరాజేశ్వరి దేవిగా సింహా వాహనంపై అధిష్టించారు. అమ్మవారు సింహావాహనంపై రాజరాజేశ్వరిగా అలంకరణతో అధిరోహించి భక్తులను కటాక్షించారు.



అమ్మవారు సింహా వాహనంపై చంద్రగిరి పురవీధుల్లో ఊరేగగా భక్తులు పెద్దఎత్తున అమ్మవారికి కర్పూర నీరాజనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, ఈఓ మమత, ఆలయ ట్రస్ట్‌బోర్డ్ సభ్యులు గోపాల్ రెడ్డి, గోపీనాథ్, వెంకటముని, భారతి, మునిరత్నమ్మ, దుర్గ, పాపమ్మ, దేవి, యోగానంద, సప్న పలువురు నాయకులు పాల్గొన్నారు.

**నేడు పూలంగి సేవ...** చంద్రగిరి పట్టణం గ్రామదేవత మూలస్థాన ఎల్లమ్మ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం పూలంగిసేవ నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. వాహన సేవలో అమ్మవారు దుర్గదేవి అలంకరణతో భక్తులకు కటాక్షించనున్నారు.

### రాజరాజేశ్వరి దేవి అలంకరణలో మిట్ట గంగమ్మ ఊరేగింపు

చంద్రగిరి ద్వారకా నగర్‌లో వెలసిన మిట్ట గంగమ్మ ఆలయంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారు మంగళవారం సింహా వాహనంపై రాజరాజేశ్వరి దేవిభక్తులకు అభయమించారు. ఆలయంలో అర్చకులు సుబ్బు స్వామి అమ్మవారికి ప్రత్యేక పూజలు అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి సింహా వాహనంపై అధిష్టించి చంద్రగిరి పురవీధుల్లో ఊరేగించారు. చంద్రగిరి ప్రజలు అమ్మవారికి కర్పూర నీరాజనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, ఉభయ దాతలు భక్తులు పాల్గొన్నారు.

# దుర్గాదేవిగా గంగమ్మ దర్శనం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో అమ్మవారు శ్రీదుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా ఆలయంలో ఉదయం అమ్మవారికి అభిషేకం, హెూమం, సహస్రనామార్చన చేపట్టారు. అనంతరం శ్రీదుర్గాదేవి అలంకరణలో అమ్మవారిని కొలువు తీర్చి భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే **కొత్తవీధిలోని శ్రీకన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో** శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అమ్మవారు శ్రీమహిషాసుర మర్థినిగా, మూలవిరాట్ శాకాంబరి






అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే మంగళం రోడ్డులోని బొంతాలమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అమ్మవారు దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు దిండి కుర్తి నరసింహులు, ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## చెంగాలమ్మకి పట్టు వస్త్రాలు, సారె సమర్పించిన ఎమ్మెల్యే

**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్:** కాలంగి నది ఒడ్డున వెలసి ఉన్న తెలుగు తమిళ





ఆరాధ్య దైవం భక్తుల కొంగు బంగారం దక్షిణ ముఖ కాళీ, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి, చెంగాల పరమేశ్వరి మాత దేవి ఆలయంలో శరన్నవరాత్రులు పురస్కరించుకొని మంగళవారం దుర్గా దేవి అలంకారంతో భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారిణి ప్రసన్నలక్ష్మి పర్యవేక్షణలో శరన్నవరాత్రుల తొమ్మిదవ రోజు ఆలయంలో మహామండపంలో సూళ్లూరుపేట మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి, హారిక దంపతులు చండీయాగం ఉభయకర్తలుగా వ్యవహరించారు. అలంకార ఉభయకర్తలుగా నెల్లూరుకు చెందిన గంగిశెట్టి సాయికుమార్ వ్యవహరించారు. చెంగాలమాత పరమేశ్వరిదేవిని దుర్గాదేవి అలంకారంలో అలంకరించి భక్తులకు కనువిందులు చేసి దర్శన భాగ్యాన్ని కల్పించారు. దసరా సారెను సాయినగర్, పరమేశ్వరినగర్, మహాదేవయ్య నగర్, ఝాన్సీ నగర్, సంజీవయ్య, నగర్ ఇందిరానగర్ ప్రాంతాల నుండి చెంగాలమాత పరమేశ్వరి దేవికి సారెను గ్రామోత్సవంగా తప్పెట్లు తాళాలతో బాణాసంచా వేడుకలతో ఊరేగింపుగా బయలుదేరి దసరా సారెను అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయప్రధాన అర్చకులు సన్నిచెట్టి మధుసూదన్‌రావు కన్యబోయిన శేఖర్, ఏఎంసీ చైర్మన్ ఆకుతోట రమేష్, గ్రామపెద్దలు, టైలర్ రవి, మాధవ నాయుడు, మహిళాభక్తులు భారీ సంఖ్యలో పసుపుకుంకుమలు పూజా సామాగ్రిలతో ఆలయానికి చేరుకొని అమ్మవారికి సమర్పించారు. అనంతరం చెంగాలమ్మ తల్లికి ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ప్రభుత్వం తరపున పట్టువస్త్రములు సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం, చిట్టేటి పెరుమాళ్ళు, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మిథున్ రెడ్డి బెయిల్‌పై రావడంతో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి కి ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేయడంపై రొంపిచెర్లలో అంబేద్కర్ విగ్రహానికి వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాలాభిషేకం చేసి పూల మాలలు వేశారు. పలువురు మాట్లాడుతూ రాజకీయ కక్షలతో ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని అరెస్టు చేసి జైలులో పెట్టడం జరిగిందన్నారు. బెయిల్ పై విడుదలైన సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు. అదే విధంగా లిక్కర్ అక్రమ కేసు నుండి నిర్దోషిగా, కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం రాజకీయ కక్ష తోనే పెద్దిరెడ్డి కుటుంబం పై తప్పుడు కేసులు బానాయిస్తున్నారని ఆరోపించారు. ఇలా కేసులు పెట్టడం వలన పెద్దిరెడ్డి కుటుంబానికి ప్రజాదరణ పెరుగుతుందే తప్పా తగ్గదని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, మండల వైఎస్ఆర్సీపీ కన్వీనర్ కరీముల్లా, వైఎస్ఆర్సీపీ నాయకులు చెంచురెడ్డి, సిద్ధరామి రెడ్డి, మంజూర్, మహబూబ్ బాషా,అల్లాబక్షు, కోటా వెంకటరమణ, బావాజీ సాహెబ్, రాజా సాహెబ్, గురు, ఓబులేష్, శంకర్ రెడ్డి, శ్రీనాథ నాయుడు, రమణా రెడ్డి, పూజిత రెడ్డి, కుమార్ రెడ్డి, కేశవరెడ్డి, రవీంద్ర నాథ్ రెడ్డి, అమరనాథ్ రెడ్డి పాల్గొన్నారు.



# దుర్గాదేవి అలంకారంలో చెంగాళ్లమ్మ పరమేశ్వరీ

### భక్తులతో పోటెత్తిన ఆలయం

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలోని కాళంగి నది ఒడ్డున వెలసి ఉన్న భక్తుల పాలిట కొంగు బంగారమై కోరిన కోర్కెలు తీరుస్తూ ఆంధ్ర, తమిళనాడు రాష్ట్రాల భక్తుల నుండి పూజలు అందుకొంటున్న చెంగాళ్లమ్మ పరిమేశ్వరి ఆలయంలో నిర్వహిస్తున్న దసరా మహెూత్సవాలలో బాగంగా మంగళవారం అమ్మణ్ణికి దుర్గాదేవి అలంకారం చేసి భక్తులకు ధర్శన భాగ్యం కల్పించారు. ఈ వేడు కల్లో బాగంగా ప్రతి రోజు అమ్మవారికి నిర్వహించే సారెను సమర్పించే కార్యక్రమంలో బాగంగా పట్టణ ప్రాంతంలోని పరమేశ్వరీ నగర్, చిన్న సత్రం, సాయినగర్, మహాదేవయ్య నగర్, సంజీవయ్యనగర్, ఇందిరానగర్‌లకు సంబందించిన ప్రజలంతా సారెకు పూజలు చేసి సారెను పట్టణ ప్రాంతంలో భక్తి శ్రద్ధలతో తప్పిట్లు ,





బాణసంచాలు కాలుస్తూ అంగరంగ వైభవంగా ఊరేగింపుగా తీసుకు వెల్లి ఆలయ ప్రాంగణంలోకి అమ్మణ్ణికి సమర్పించడం జరిగింది. ఆలయ సహాయక కమీష్నర్ పసన్న లక్ష్మి సర్వేక్షణలో నిర్వహిస్తున్న సారె ఊరేగింపులో సూళ్లూరుపేట వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ ఆకుతోట రమేష్, పెరుమాళు, కూడ పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో బాగంగా శ్రీ దుర్గాదేవి అలంకారంలో కొలువై న అమ్మవారికి వేదపండుతులు అలంకార పూజలు జరిపించి హారతులిచ్చారు. అనంతరం అలంకార ఉభయదాతలు గంగిశెట్టి సాయికుమార్, నెల్లూరు చేత కుంకుమ పూజలు చేయించారు. అమ్మ వారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రావణ్ కుమార్‌కు డాక్టరేట్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** కరకంబాడి రోడ్డు లోని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో గణిత విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ వాటంబేడు శ్రావణ్ కుమార్ కు డాక్టరేట్ లభించింది. ఈ మేరకు తమిళనాడు చిదంబరంలోని అన్నామలై వర్సిటీ ఆయనకు డాక్టరేట్ ప్రధానం చేసింది. ఆయన అధ్యాపకులు కే ఇలన్రోవన్, సి నాగేశ్వరనాథ్ పర్యవేక్షణలో ప్రొపగేషన్ ఆఫ్ వేవ్స్ ఇన్ ట్రాన్స్పరెన్సీ ఐసోట్రోపిక్ పోరోఈలాస్టిక్ సాలిడ్స్' ఐసోట్రోపిక్ పోరోఈలాస్టిక్ ఘనపదార్థాలలో తరంగాల ప్రసారం అంశపై పరిశోధనా పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీరామ ఇంజినీరింగ్ చైర్మన్ మన్నెం రామిరెడ్డి, సెక్రటరీ మన్నెం రామసుబ్బా రెడ్డి, డైరెక్టర్ మన్నెం. అరవిందుకుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్, ఫ్యాకల్టీ సభ్యులు, విద్యార్థులు శ్రవణ్ కుమార్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు డాక్టరేట్ లభించడం పట్ల విద్యాపర విజయంలో శాస్త్రీయ పరిశోధనలు, ఇంజినీరింగ్ విద్య రంగంలో మరింత కృషికి దారి తిస్తుందన్నారు.

# టీడీపీ నేతకు ఎమ్మెల్యే పరామర్శ

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** పెళ్లకూరుకు చెందిన టీడీపీ సీనియర్ నాయకులు, స్వర్ణ ముఖి ఆనికట్టు ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ పేరం రమేష్ నాయుడు ను సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు డా.నెలవల విజయ్ శ్రీ ఆయనను పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో భాదపడుతూ ఆసుపత్రిలో చికిత్స చేసుకొని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకున్న సమయంలో



ఎమ్మెల్యే నెలవల విజయ్ శ్రీ అయన నివాసనికి విచ్చేసి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్న.ఎమ్మెల్యే వెంట టీడీపీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య,నాయకులు నేలవల్లి సిద్దులయ్య నాయుడు తదితరులు ఉన్నారు.

# ఓం శక్తి ఆలయంలో వైభవంగా దసరా ఉత్సవాలు



**నగరి, మేజర్‌న్యూస్:** పట్టణంలో వెలసి ఉన్న ఓం శక్తి ఆలయంలో దసరా ఉత్సవాల సందర్భంగా సహబంతి భోజన కార్యక్రమం సుమారు 850 మందికి వితరణ చేశారు. స్కూలు పిల్లలకు అమ్మవారి డాలర్లు, పుస్తకాలు ఉచితంగా 108 మందికి పంపిణీ చేశారు. అమ్మవారి ఉత్సవ మూర్తికి మృత్యుంజదేవి అలంకారం భక్తులకు విశేషంగా ఆకట్టుకుంది. దాతలు ఉ అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి మ్రొక్కులు తీర్చుకున్నారు" ఈ కార్యక్రమంలో దాతలు గంధ పొడి మునిరత్నం రత్నం నాయుడు, మున్సిపల్ చైర్మన్ నీల మేగం, భాస్కర్ నాయుడు ,చంద్రశేఖర్ నాయుడు, వేలు నాయుడు, ఎం వి శ్రీనివాసులు, నాటు వైద్యం శేఖర్, జి గుణశేఖర్, జి రాజా, పంచాయతీ రాజ్ శాఖ పురుషోత్తం, హరికృష్ణ ,వెంకటాచలం, ఆర్ అండ్ బి ధనుంజయులు ,రామ్మూర్తి నాయుడు, దంపతులో సహా పాల్గొన్నారు.

# మొగిలీశ్వర స్వామి దేవస్థానంలో లలితా సహస్రనామ కుంకుమార్చన పూజ

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** మండలంలోని మొగిలి గ్రామంలో వెలసియుండు శ్రీ స్వయంభు శ్రీమొగిలీశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ కామాక్షి దేవి అమ్మవారు సన్నిదిలో శరన్న నవరాత్రి ఉత్సవం దుర్గాష్టమి సందర్భంగా లలితా సహస్ర నామ కుంకుమార్చన పూజ కు హాజరైన వంశపార్యం పర్య ఆలయ ధర్మకర్త విజయకుమార్ ,ఆధ్వర్యంలో భక్తులు ద్వారా సాయంత్రం 6.30 నుండి 7.30 వరకు అంగ రంగ



వైభవంగా పూజా కార్యక్రమంలో జరిగినది అనంతరం అమ్మవారికి దూప, ద్వీపం నైవేద్యం నిర్వహించడం జరిగినది కుంకుమార్చన పూజలో గ్రామస్తులు , చుట్టుప్రక్కల గ్రామ ప్రజలు పాల్గనడం జరిగినది పూజలో పాల్గొనిన భక్తులకు ప్రసాదం అందజేయడం జరిగినది పూజ కార్యక్రమాలు నిర్వహించిన అర్చకులు పవన్ గురుకుల్, హర్షవర్ధన్, శ్రీనివాస శర్మ. ఆలయ ఈవో ముని రాజులు, ఆలయ సిబ్బంది శరవణ కుమార్, మధుసూదన్ రెడ్డి, బాలాజీ, అర్చకులు ఆలయ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నపిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలి



**గూడూరు, మేజర్ న్యూస్:** పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఐసిడిఎస్ సిడిపిఓ మెహబూబి తెలిపారు. గూడూరు అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని నర్సింగరావు పేట సెక్టార్ పోతురాజు గుడి అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవ కార్యక్రమాలను ఎ సిడిపిఓ శారద సూపర్ వైజర్ హైమావతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన అరగంటలోపు తల్లి ఇచ్చే ముర్రుపాలు వ్యాధి నిరోధక శక్తి పెరగడమే కాక ఆరోగ్యంగా శ్రేయస్కారంగా ఉంటుందన్నారు. బిడ్డకు తల్లి మురిపాలు మొదటి టీకా లా పనిచేస్తుందని తెలిపారు. ప్రాథమిక బాల్య సంరక్షణ విద్య గురించి తల్లిదండ్రులకు వివరించారు. కథలు బొమ్మలు ప్రీ స్కూల్ నిర్వహిస్తే శారీరిక అభివృద్ధి మానసిక అభివృద్ధి సాంఘిక అభివృద్ధి కలుగుతుందన్నారు పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని 0 నుండి నుండి 3ఏళ్ల పిల్లలందరికీ నవచేతన థీమ్తో శారీరిక మానసిక అభివృద్ధి పిల్లల్లో పెరుగుదల ఏ విధంగా కలుగుతుందో అవగాహన కల్పించారు. అంతేకాకుండా బిడ్డకు ఆరు నెలలు వచ్చేవరకు తల్లిపాలు ఇవ్వాలని ఏడవ నెల నుండి బిడ్డకు ఆహార అలవాట్లు నేర్పించాలన్నారు. రెండు సంవత్సరాలు వచ్చే అంతవరకు ఆహారంతో పాటు తల్లిపాలు ఇవ్వడం కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం కవిత అంగన్వాడీ టీచర్లు సుధా మాధురి వర్కర్లు పోలమ్మ, ఆశా వర్కర్లు తల్లులు యువత పాల్గొన్నారు.



# ఆర్థిక ఇబ్బందులు అంటూ అప్పు తీసుకుని తిరిగి చెల్లించని పెట్రోల్ బంక్ యజమాని

**– పెట్రోల్ బంక్ ఎదుట బాధిత కుటుంబం నిరసన**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాను సాయం చేయండి అని నగదు తీసుకుని ఇచ్చిన మొత్తం సాయం చేసినవారికి తిరిగి ఇవ్వక తమను చిత్తూరు నగరం హై రోడ్డు నందు గల దుర్గం పెట్రోల్ బంక్ యజమాని నిర్మల వేధిస్తోందని మంగళవారం చిత్తూరు నగరంలోని రాంనగర్ కాలనీకి చెందిన శివయ్య కుటుంబ సభ్యులు నిర్మల పెట్రోలు బంకు ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా శివయ్య ఆయన కుటుంబ సభ్యులు మీడియాతో మాట్లాడుతూ ఆరు సంవత్సరాల క్రితం తమ వద్ద 10 లక్షల రూపాయలు దుర్గం పెట్రోల్ బంక్ యజమాని నిర్మల వడ్డీకి తీసుకొని తిరిగి ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వడ్డీతో సహా ప్రస్తుతం 20 లక్షల రూపాయలు అయిందని ఎన్నిసార్లు అడిగినా సరైన సమాధానం చెప్పకుండా ఇబ్బంది పెడుతోందని పాల ప్యాకెట్లు విక్రయించే తాము వేరొకరి వద్ద నుంచి అప్పుగా తీసుకుని పెట్రోల్ బంక్ యజమానికి ఇచ్చినట్లు తెలిపారు. పెట్రోల్ బంక్ యజమానికి అప్పు ఇచ్చినట్లుగా తమ వద్ద ఆధారాలు ఉన్నట్లు తెలిపారు. ఇచ్చిన అప్పు తిరిగి ఇవ్వాలంటూ పోలీసులకు సహితం ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఇచ్చిన అప్పు తిరిగి తమకు ఇప్పించి న్యాయం చేయాలని వేడుకున్నారు. మధ్యతరగతి కుటుంబానికి చెందిన తాము కుటుంబంతో సహా రోడ్డున పడే అవకాశం ఉందని, తాము ఎవరి వద్దనైతే తీసుకున్నామో వారు తమ ఇంటి వద్దకు వచ్చి తీసుకున్న పైకం తిరిగి ఇవ్వాలని అడుగుతున్నారని వారికి సమాధానం చెప్పలేక పోతున్నామని, తమకు ఆత్మహత్య తప్ప వేరే మార్గం లేదని మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు.

# ఆగిపోయిన క్రీడా అకాడమీలు తిరిగి ప్రారంభిస్తాం : శాప్ అధికారులు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆగిపోయిన క్రీడా అకాడమీ లను తిరిగి ప్రారంభించాలని శాప్ ట్రైబల్ స్పోర్ట్స్ అధికారి ఎస్వి రమణ, శాప్ బోర్డు మెంబర్ ఇ.రజని అన్నారు. ఎస్వి ఆర్ట్స్ కాలేజీలోని శ్రీశ్రీనివాస స్పోర్ట్స్ కాం ప్లెక్స్ జిల్లా శాప్ అధికారులతో కలిసి వారు పలు అంశాలపై పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో దాగున్న నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు ఉత్తమ క్రీడా శిక్షణ సంస్థలుగా అకాడమీలను తీర్చిదిద్దుతామని తెలిపారు. అనంతరం స్పోర్ట్స్ కాంప్లెక్స్ సిబ్బంది తమ సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. ఈ క్రమంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి శశిధర్, జిల్లా కోచులు ఆఫీస్ సిబ్బంది సబ్‌స్టాఫ్ పాల్గొన్నారు.

# సమాజహితం కోసం విద్యార్థి లోకం పోరాడాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** సమాజ హితం కోసం నేటి విద్యార్థులు పోరాడా



ల్సిన సమ యం ఆసన్నమైందని ఎస్వీయూ రిజిస్టర్ భూపతి నాయుడు పిలుపు నిచ్చారు. ఈ మేరకు మంగళవారం విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఎస్ ఎఫ్ఐ రాష్ట్ర 25వ మహాసభల్లో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమా వేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలుపై నిరంతరం పోరాడుతున్నారని, విద్యార్థుల సమస్యలపై మా దృష్టికి తీసుకు వస్తే రాత్రి 10 గంటల సమయంలో కూర్చుని చర్చించి సమస్యలు పరిష్కారానికి కృషి చేశామని తెలిపారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శిలు రాంమోహన్, ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక విద్యాకేంద్రమైన తిరుపతిలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలకు అతీద్యం ఇవ్వడం అభినందనీయమన్నారు. అపుస్మా ప్రైవేట్ విద్యా సంస్థల సీనియర్ నాయకులు విశ్వ నాథ్ రెడ్డి మాట్లాడుతూ నేడు వామపక్ష విద్యార్థి సంఘలతోనే కార్పొరేట్ విద్య పేద విద్యార్థులకు అందుతుందని తెలిపారు. మహాసభ ఆహ్వాన సం ఘం గౌరవ అధ్యక్షులు టెంకాయల దామోదరం,, అధ్యక్షులు ప్రొపె.సర్ పీసీ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి భగత్ రవి, కోశాధికారి అక్బర్, గౌరవ సలహాదారులు విశ్వనాథ్ రెడ్డి, తిప్పరెడ్డి చీఫ్ ప్యాట్రిన్స్ అప్స రాష్ట్ర అధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజులను వివిధ విద్యా సంస్థల నేతలను, ప్యాట్రిన్స్ గా మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు, ప్రజాసంఘాల నాయకులును కలిపి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వినోద్, అశోక్, వీరేష్, యూనివర్సిటీ నాయకులు నరసన్న పాల్గొన్నారు.

# చింతపూడిలో వైభవంగా చండీ హోమం

**పెళ్లకూరు మేజర్‌న్యూస్ :** మండలంలోని చింతపూడి గ్రామం నందు వైబవంగా చండి హోమ కార్యక్రమాన్ని వైభవంగా జరిపించారు. గ్రామంలోని శ్రీ భవాని సమేత భవలింగేశ్వర స్వామి శివ పంచాయతీ క్షేత్రం నందు దేవి నవరత్నాల సందర్భంగా దుర్గాష్టమి నాడు చింతపూడి గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు సాగి జితేంద్ర నాయుడు యాడ్ ఆధ్వర్యంలో చండిహో మం కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని భక్తులు అందరూ ఆలయానికి విచ్చేసి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ దేవాలయ అధ్యక్షులు నిమ్మల ముని రత్నం,ఆలయ ధర్మ కర్త డి.జే.ఎస్ మణి నాయుడు,పురోహితులు సాయి శర్మ తదితర గ్రామపెద్దులు పాల్గొన్నారు.



# బోడి లింగాలపాడు క్రాస్ రోడ్డు వద్ద రోడ్డు ప్రమాదం

**– ఓ లారీ మలుపు తీసుకుంటుండగా రెండు లారీలు ఢీ**

**– లారీ డ్రైవర్లకు స్వల్ప గాయాలు**

**తడ, మేజర్ న్యూస్:** మండలంలోని బోడి లింగాలపాడు గ్రామం వద్ద ఉన్న క్రాస్ రోడ్డు వద్ద మంగళవారం రోడ్డు ప్రమాదం జరిగింది. చెన్నై వైపు వెళుతున్న ఐచర్ మినీ లారీ బోడులింగాలపాడు క్రాస్ రోడ్ వద్ద యూటర్న్‌కు తిరుగుతున్న సమయంలో వెనక నుంచి ఇసుక లారీ వెనక నుంచి తిరుగుతున్న లారీని



ఢీకొట్టడంతో చెన్నై నుండి నెల్లూరు వైపు వెళుతున్న కంటైనర్ లారీని ట్రక్కు ముందు భాగం ఢీకొనడంతో ప్రమాదంలో ట్రక్కు డ్రైవర్ కు వెనక నుండి ఢీకొన్న లారీ డ్రైవర్ కు స్వల్ప గాయాలయ్యాయి. దీంతో జాతీయ రహదారి రెండు పక్కల కిలోమీటర్ మేర సుమారు సుమారు రెండు గంటలసేపు రహదారిపై ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న తడ పోలీసులు ప్రమాద స్థలానికి హుటాహుటిన చేరుకొని డ్రైవర్లను చికిత్స కోసం 108 అంబులెన్సులో సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు తరచుగా ఈ ప్రాంతంలో ప్రమాదాలు చోటు చేసుకోవడంతో స్థానికులు ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని ఈ ప్రాంతంలో టోల్ ప్లాజా సిబ్బంది భారికేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని ప్రజలు వాహనదారులు కోరుతున్నారు. ఈ ఘటనపై తడ ఎస్సై కె కొండప్ప నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు వెల్లడించారు.

# డిజిటల్ బుక్‌తో కార్యకర్తలకు భరోసా

**– డిజిటల్ బుక్ ను ఆవిష్కరణ చేసిన కామిరెడ్డి**



**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి లాంచ్ చేసిన డిజిటల్ బుక్ పార్టీ కార్యకర్తలకు భరోసాగా ఉంటుందని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి,ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి అన్నారు.మండలంలోని చిల్లకూరు గ్రామంలో వైసీపీ పార్టీ కార్యాలయంలో అయన డిజిటల్ బుక్ ను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా,పునబాక ఎంపిటిసి సభ్యులు కన్నలి కుమార్ స్వామి,వైసీపీ మండల అధ్యక్షులు ఒబ్బు వెంకటరత్నం,వైసీపీ సీనియర్ నాయకులు కరుణం రఘు నాయుడు,గంజి మాతయ్య యాదవ్ నాయకులు ఎల్లు మోహన్,సాగి జితేంద్ర,బండి బాలు,గంజి దయా కృష్ణా యాదవ్, శ్రీపురం మునిరాజ,పసల రమణ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యప్రభ వాహనంపై కలిగిరి వెంకటేశ్వరుడు



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని కలిగిరి కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత కలిగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామి వారు ప్రత్యేక అలంకరణలో సూర్యప్రభ వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. సుప్రభాత సేవ నుండి కలిగిరి కొండపై శ్రీదేవి భూదేవి స్వామి సమేత కలిగిరి వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక అర్చనలు అభిషేకాలను ఘనంగా చేపట్టారు. తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలను ఎంతో వైభవోపేతంగా నిర్వహిస్తున్నారు. కలికిరి కొండ పరిసర ప్రాంతంలోని ప్రజలు స్వామి వారి భక్తులు పాల్గొన్నారు.

## గుడిమల్లం శ్రీ పరుశురామేశ్వర స్వామి సేవలో ప్రముఖులు

**ఏర్పేడు, మేజర్‌న్యూస్ :** తిరుపతి జిల్లా ఎస్పీ సోదరుడు సత్య రాజు మంగళవారం శ్రీ పరుశురామేశ్వర స్వామి దర్శనానికి కుటుంబ సమేతంగా విచ్చేశారు. వారికి ఆలయ మర్యాదలతో ఆలయ మాజీ చైర్మన్ బత్తల గిరినాయుడు, కార్యనిర్వాహణాధికారి స్వాగతం పలికి అమ్మవారి దర్శనం ఏర్పాటు చేశారు. మూషిక మండపం వద్ద వేద పండించే ఆశీర్వదించారు.

## మోహిని అవతారంలో శ్రీ మహావిష్ణువు



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని కలిగిరి కొండ కింద వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మహావిష్ణు ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలను ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ మహావిష్ణువు మోహిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవారం సుప్రభాత సేవ నుండి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మహావిష్ణువు వేద పండితుల వేదమంత్రోచ్చారణ మధ్య అర్చనలు అభిషేకాలను ఘనంగా చేపట్టారు. అందరం స్వామి వారు ప్రత్యేక అలంకరణలో మోహిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల ధర్నాను విజయవంతం చేయండి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విజయవాడలో ఈనెల 7వ తేదీన ఉపాధ్యాయుల సమస్యలపై నిర్వహించే ధర్నాకు పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని ఫ్యాప్టో చైర్మన్ ఎస్ సురేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు తిరుపతి జిల్లా ఫ్యాప్టో సన్నాహ సమావేశం మంగళవారం ఎస్టీయూ భవన్లో నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర పరిశీలకులుగా రాష్ట్ర ఫ్యాప్టో కార్యవర్గ సభ్యులు ఈ రమేష్ విచ్చేసి ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై చర్చించారు. విజయవాడ కేంద్రంగా జరిగే నిరసన కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులు హాజరై నిరసన తెలపాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ధర్నాకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ జనరల్ వెంకట్రావు, మురళీకృష్ణ, రామచంద్రయ్య జగన్నాధం, బాలసుబ్రమణ్యం, ముత్యాలరెడ్డి, లక్ష్మయ్య, వాసు, రవీంద్ర, సుబ్రహ్మణ్యం రెడ్డి పాల్గొన్నారు.

## దుర్గాదేవిగా బోయకొండ గంగమ్మ

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** ప్రముఖ శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో







జరుగుతున్న దసరా మహోత్సవాలలో భాగంగా మంగళవారం దుర్గాష్టమి సందర్భంగా అమ్మవారిని దుర్గాదేవి అలంకారంలో తీర్చిదిద్దారు. ఉదయాన్నే ఆలయ అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో విశేష అభిషేకము అలంకరణ నిర్వహించారు. అమ్మవారిని పుంగనూరు న్యాయమూర్తి చంద్రశేఖర్ రెడ్డి, పలమనేరు ఆర్డీఓ భవానీలు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం స్వాగతం పలికి దర్శన భాగ్యం కల్పించిన అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించారు. తిరుపతికి చెందిన వేణుగోపాల్ రెడ్డి ,సుగుణ ,చౌడేపల్లి రాందేవ్ జువెలరీస్ దేవి ,మదనపల్లి మణికంఠ సుశీల, రామసముద్రం వినోద్ కుమార్ కుటుంబ సభ్యులు, పుంగనూరు బాలాజీ లక్ష్మి, అనంతపురం గోపీనాథ్ యాదవ్ మోక్ష వతి లు ఉభయ దారులుగా వ్యవహరించారు. వారందరిని యాగశాలలో పలు హోమాల ముందు కూర్చోబెట్టి హోమాధి కార్యక్రమాలు అయిన తర్వాత అమ్మవారి ప్రతిమతో పాటు పవిత్ర తీర్థప్రసాదాలు అందించి గౌరవించారు.

## 60 కిలోమీటర్లు వరకు స్థానిక ప్రజలు టోల్గేట్ రుసుం లేదు, కేంద్ర ప్రభుత్వం జీవో



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** టోల్ గేట్లు సంబంధిత మీ మీ ప్రాంతాలలో 60 కిలోమీటర్లు వరకు టోల్ రుసుం చెల్లించ వద్దు అని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. మీ ఇంటి నుండి 60 కిలోమీటర్లు దూరంలో ఉన్న ఏ టోల్ గేట్ వద్ద రుసుం చెల్లించ వద్దు అని తెలిపారు. మీ ప్రాంతంలో, మీ గ్రామంలో మీ ఆధార్ కార్డు చూపించి టోల్ గేట్ లో ఫ్రీగా టోల్ గేట్ దాటవచ్చు అని తెలిపారు.

## శ్రీ పోలేరమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే డా.నెలవల దంపతులు



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** శరవన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని గ్రామదేవత శ్రీ పోలేరమ్మ అమ్మవారికి సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పార్థసారథి దంపతుల తోపాటు మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం అమృత సరళ దంపతులు పట్టు వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పోలేరమ్మకు వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూజారులు అమ్మవారికి పూజలు చేసి ఎమ్మెల్యే దంపతుల తోపాటు నెలవల సుబ్రహ్మణ్యం దంపతులను ఆశీర్వదించారు. అనంతరం వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీ దంపతులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు,ఆలయ కమిటీ సభ్యులు,నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టా వెంకటరమణారెడ్డి, పొట్లపూడి రాజేష్, పెసల కిషోర్ బాబు, ఆకుతోట రమేష్, అవధానం సుధీర్, పలుకూరు ముత్యాలయ్య, వినుకొండ ధనంజయ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేఖంగా నిరసన

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ నేతలు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. చంద్రగిరి క్లాక్ టవర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నాయకులు ప్రభుత్వం చర్యలను తప్పుబట్టారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు శెల్వం మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఐదేళ్ళ ముఖ్యమంత్రిగా వున్న జగన్మోహన్‌రెడ్డి 17 మెడికల్ కాలేజీలను కట్టిస్తే 40 ఏళ్ల ఇండస్ట్రీ అని చెప్పుకునే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్ని మెడికల్ కాలేజీలను కట్టించారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిధులతో మెడికల్ కాలేజీలను కట్టించినప్పటికీ వాటిని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించాలని చూడటం, పేద విద్యార్థులను వైద్య విద్యకు దూరం చేయడమే అవుతుందన్నారు. అనంతరం పాకాల ఎంపీపీ లోకనాథం మాట్లాడుతూ జగనన్న మంచి పేరు వస్తుందన్న అక్కసుతో పేద విద్యార్థులకు అన్యాయం చేయడానికి కూటమి ప్రభుత్వం దిగజారడం చూస్తుంటే ఈ ప్రభుత్వానికి పతనం తప్పదనిపిస్తోందని హెచ్చరించారు. అనంతరం జిల్లా ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి మల్లారపు వాసు, చంద్రగిరి మండలం ఎస్సీసెల్ అధ్యక్షులు అజయ్, విద్యార్థి విభాగం నేత ప్రేమ్‌కుమార్‌లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాజకీయ కక్షలతో పేదలకు మెరుగైన వైద్యం, వైద్య విద్యను దూరం చేస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ ఎస్సీ విభాగపు నేతలు సందిపుట్టి బాల, వినోద్, ప్రవీణ్, హరి, పందిటి గోపి, మురళి, రమేష్, రాజ, పాకాల మండలం నుంచి ఎస్సీ సెల్ అధ్యక్షులు భాను, గోపి, మనోజ్, వినోద్, హరీష్‌లతో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





## శ్రీమహిషాసురమర్ధిని దేవి అలంకరణలో శ్రీశక్తి చాముండేశ్వరీ దేవి



**తిరుపతిరూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ మండలం తుమ్మల గుంట క్ర వద్ద గల శ్రీశక్తి చాముండేశ్వరి దేవి దేవాలయములో మంగళవారము ఉదయం అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, అలంకారం, హోమం,మ మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు సాయిగిర్వాణి, మల్లిక, శేఖర్, పి.జయరామ్ నాయుడు, సరస్వతి, ఆర్.పురుషోత్తం, నిరుపమ, జె.శ్రావణి, నరేష్, దంపతులు, ఉభయ దారులుగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా తిరుపతి జిల్లా డిఆర్‌డిఏ శోభనబాబు దంపతులు, ఎస్‌వి యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ జి.జానకిరామయ్య,భాగ్యలక్ష్మి, దంపతులు,మహిళా సంఘ మిత్ర ఎపియం నాగేశ్వర్ రావు దంపతులు, తుమ్మలగుంట గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు,ఆనంద్ అడ్వకేట్, ముఖ్య అతిథులుగా విచ్చేయడమైనది. ఈకార్యక్రమమునకు భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని అన్నదాన కార్యక్రమములో పాల్గొన్నారు. ఉభయ దారులకు ముఖ్య అతిథులకు ఆలయ ధర్మకర్త బిరుదాల భాస్కర్ రెడ్డి దగ్గర ఉండి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలకడమైనది. ఉభయ దారులకు,అతిథులకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి వారికి అమ్మ వారి తీర్థ ప్రసాదములు, అమ్మ వారి చీర,అమ్మవారి పోటోలు, బహుకరించి, ఘనంగా సత్కారములు చేయడమైనది. భక్తులకు ఏర్పాట్లు అన్ని ఆలయ ధర్మకర్త బిరుదాల భాస్కర్ రెడ్డి దగ్గర ఉండి ఏర్పాట్లు చేయడమైనది. ఈ కార్యక్రములో ఆలయ ధర్మకర్త,ఆలయ పురోహితులు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి ప్రజలకు దసరా శుభాకాంక్షలు

– వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త

అక్షయ్ కుమార్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజవర్గం ప్రజలకు శ్రీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ యొక్క దసరా పండుగను కుల మతాలు లేకుండా ప్రతి ఒక్కరూ తమ యొక్క ఉపయోగించే పనిముట్లకు ఆయుధాలకు పూజ చేయాలి అని వైఎస్ఆర్ పార్టీ కార్యకర్త అక్షయ కుమార్ తెలిపారు. ఈ ఏడాది మొత్తం పూజ చేసినటువంటి ఆయుధాలతో ఎటువంటి ఆటంకం కలగకుండా పనిచేయాలని పూజలు చేయాలని కోరారు.

## మైనర్ బాలికపై ముగ్గురు వ్యక్తులు సామూహిక అత్యాచారం

- ఆలస్యంగా వెలుగు చూసిన సంఘటన
- ఫోక్సో, ఎస్సీ ఎస్టీ చట్టం కింద కేసులు నమోదు

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** మైనర్ బాలికపై ముగ్గురు వ్యక్తులు అత్యాచారం చేసిన సంఘటన చిత్తూరు తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగు చూసింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఈనెల 25వ తేదీ చిత్తూరు నగరం శివారు ప్రాంతమైన మురకంబట్టు సమీపంలో చిత్తూరు తిరుపతి రోడ్డు నందు గల నగర వనం పార్కులోకి 25వ తేదీ గురువారం ఉదయం 11 గంటలకు సమయంలో మైనర్ బాలిక ఆమె స్నేహితుడు కాసేపు సరదాగా గడిపేనందుకు వెళ్లారు. పార్కులో సరదాగా మాట్లాడుతున్న వీరిని చిత్తూరు నగరానికి చెందిన కిషోర్, హేమంత్, మహేష్ లు సెల్ఫోన్లో ఫోటోలు వీడియోలు చిత్రీకరించి సోషల్ మీడియాలో పెడతామంటూ బెదిరించి మైనర్ బాలిక ఒంటిపై ఉన్న బంగారు చైన్ లాక్కోవడంతో పాటు బాలిక స్నేహితుని బెదిరించి తాళ్లతో కట్టేసి మైనర్ బాలికపై కిషోర్, హేమంత్, మహేష్ సామూహిక అత్యాచారం చేశారు. ఆనాడే అంటే 25వ తేదీన స్థానికులు మైనర్ బాలికను అత్యాచారం చేసిన వారిని స్థానికులు పట్టుకుని దేహశుద్ధి చేశారు. ఆ ముగ్గురిలో ఒకరు పారిపోయినట్లు స్థానికులు తెలిపారు. మిగిలిన ఇద్దరినీ స్థానికులు పోలీసులకు అప్పగించినట్లు చెబుతున్నా, పోలీసులు మాత్రం మైనర్ బాలిక అత్యాచారం ఘటనపై 29వ తేదీ మైనర్ బాలికతో పాటు పార్కులో వెళ్లిన ఆమె స్నేహితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు చిత్తూరు డిఎస్పి సాయినాథ్ మంగళవారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు. నిందితులను త్వరలోనే అదుపులోకి తీసుకొని ఉన్నట్లు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో వన్ టౌన్ సిఐ మహేశ్వర, తాలూకా వెస్ట్ సిఐ శ్రీధర్ పాల్గొన్నారు.



# సూర్యప్రభ వాహనంపై బద్రి నారాయణుడిగా మలయప్ప





**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో 7వ రోజు మంగళవారం ఉదయం 8 గంటలకు స్వామివారు బద్రి నారాయణుడి అలంకారంలో సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. వాహనం ముందు భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.

**సూర్యప్రభ వాహనం – ఆయురారోగ్యప్రాప్తి....** సూర్యుడు సకలరోగ నివారకుడు, ఆరోగ్యకారకుడు, ప్రకృతికి చైతన్యప్రదాత. ఔషధీపతి అయిన చంద్రుడు కూడా సూర్యతేజం వల్లనే ప్రకాశిస్తూ వృద్ధి పొందుతున్నారు. ఈ ఉత్సవంలో శ్రీవారి చుట్టూ ఉన్న సూర్యప్రభ సకల జీవుల చైతన్యప్రభ, సూర్యమండల మధ్యవర్తి శ్రీమన్నారాయణుడే. అందుకే సూర్యున్ని సూర్యనారాయణుడు అని కొలుస్తున్నాం. సూర్యప్రభ వాహనంలో స్వామివారిని దర్శిస్తే ఇతోధిక భోగభాగ్యాలు, సత్సంతాన సంపదలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయి. వాహన సేవలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్, జేఈఓ వి.వీరబ్రహ్మం, సివిఎస్వో కె.వి.మురళీకృష్ణ, ఇతరఅధికారులు పాల్గొన్నారు.



# వేడుకగా బంగారు గొడుగు ఉత్సవం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆనవాయితీగా నిర్వహించే బంగారు గొడుగు ఉత్సవం మంగళవారం సాయంత్రం తిరుమలలోని కల్యాణకట్టలోని ప్రధాన బిల్డింగ్‌లో అత్యంత ఘనంగా జరిగింది. అక్టోబర్ 1వ తేదీ బుధవారం శ్రీవారి రథోత్సవాన్ని పురస్కరించుకొని అనాదిగా వస్తున్న ఆచార సంప్రదాయం మేరకు ముందురోజు సాయంత్రం శ్రీవారి కల్యాణకట్ట సిబ్బంది ఆధ్వర్యంలో నూతన ఛత్రస్థాపనాన్ని చేస్తారు. చారిత్రక నేపథ్యంలో శ్రీకృష్ణదేవరాయలు కాలంలో చంద్రగిరి రాజు శ్రీనివాస మహ దేవరాయలు చేసిన ధర్మ శాసనం ప్రకారం



పంతులుగారి వంశస్తులు ఈ హక్కును కొన్ని శతాబ్దాలుగా అనుసరిస్తూ వస్తున్నారు. తొలి రోజుల్లో కొయ్య గొడుగుతో ప్రారంభమై, అటు తరువాత 1952 నుండి రథానికి బంగారు గొడుగు సమర్పించడం జరుగుతున్నది.కాగా పంతులుగారి ప్రస్తుత వంశీకుడైన పంతులుగారి రామనాథన్ ఆధ్వర్యంలో కల్యాణకట్ట క్షురకులు, సిబ్బంది, సభ్యులు ఈ కార్యక్రమాన్ని మంగళవారం సాయంత్రం తిరుమలలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు శాంతారామ్, రాష్ట్ర నాయిబ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, కల్యాణకట్ట డిప్యూటీ ఈఓ పి.వెంకటయ్య, ఏఈఓ సి.ఏ.అమరనాథ్, సూపరింటెండెంట్ జి.శ్రీధర్ పాల్గొన్నారు.

# శోభాయమానంగా స్నపన తిరుమంజనం

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీవారి ఆలయంలో పవిత్రాలు, డ్రైఫ్రూట్లు, రోజామాలల అలంకారంతో స్నపనతిరుమంజనం శోభాయమానంగా జరిగింది. ఆలయంలోని రంగనాయకుల మండపంలో జరిగిన ఈ కార్యక్ర మంలో వివిధ రకాల ఫలాలు, పుష్పాలతో స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను అందంగా అలంకరించారు. నీలి పవిత్రాలు, లవంగాలు, వట్టివేరు, తులసి, డ్రైఫ్రూట్లు, రోజామాలలతో శ్రీదేవి, భూదేవిసమేత శ్రీమలయప్పస్వామివారి ఉత్సవ మూర్తులను అలంకరించారు. వివిధ రంగుల పుష్పాలు, ఫలాలు, సాంబ్రాణి, ధూపదీప నైవేద్యాల నడుమ రంగనాయకుల మండపం నూతనత్వాన్ని సంతరించుకుంది. పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు కొబ్బరినీళ్లు తదితర సుగంధద్రవ్యా లతో విశేషంగా అభిషేకం చేశారు. బ్రహ్మోత్సవాల సమయంలో వాహ నసేవల్లో తిరువీధుల్లో ఊరేగి అలసి పోయే స్వామివారు స్నపనతిరుమం జనంతో సేదతీరుతారని ఆలయ అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న జీయంగార్, టిటిడి ఈఓ అనిల్ కుమార్ సింఘాల్, జేఈఓ వీరబ్రహ్మం, ఇతర అధి కారులు పాల్గొన్నారు.











# చంద్రప్రభ వాహనంపై నవనీత కృష్ణుడి అలంకారంలో మలయప్ప స్వామి

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలలో ఏడో రోజు మంగళవారం రాత్రి శ్రీ మలయప్పస్వామివారు చంద్రప్రభ వాహనంపై నవనీత కృష్ణుడి అలంకారంలో భక్తులను కటాక్షించారు.





**చంద్రప్రభ వాహనం – సకలతాపహరం...**

చంద్రుడు శివునికి శిరోభూషణమైతే ఇక్కడ శ్రీహరికి వాహనంగా ఉండడం విశేషం. చంద్రప్రభ వాహనంపై స్వామిని చూడగానే భక్తుల మనసు ఉప్పొంగుతుంది. భక్తుల కళ్లు వికసిస్తాయి. భక్తుల హృదయాల నుండి అనందరసం స్రవిస్తుంది. ఆధ్యాత్మిక, ఆదిభౌతిక, ఆదిదైవికమనే మూడు తాపాలను ఇది నివారిస్తుంది. వాహన సేవలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, తిరుమల చిన్నయర్ స్వామి, టీటీడీ చైర్మన్ బీఆర్.నాయుడు, ఈఓ అనిల్ కుమార్ సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు, సివిఎస్వో



మురళికృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.









## బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అమ్మవారికి పాలు పెరుగుతేనే హరిద్రవ చందనం కూడిన అభిషేక అర్చన నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అమ్మవారికి మహిళలు పొంగళ్ళు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఆలయం వద్ద అమ్మవారికి రాహుకాలం పూజలు కుంకుమార్చనలు దీపారాధన నిర్వహించారు. భక్తుల అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్ రాయల్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అమ్మవారిని అది సంఖ్యలో దర్శించుకున్నారు.

## వేణుగోపాలస్వామి ఆలయంలో అన్నదానం



**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో చిత్తూరు చెందిన మేనపాటి గోవిందయ్య వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ అధికారి సురేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు మేనపాటి సుబ్రహ్మణ్యం వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి అవతారంలో రాజరాజేశ్వరి దేవి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారం ఆలయం పుష్కర్ణి వద్ద వెలసిన శ్రీ రాజరాజేశ్వరి ఆలయం, రాజ బంధువుల వీధిలో వెలసిన శ్రీ రాజరాజేశ్వరి ఆలయం, డైట్ వద్ద వెలిసిన అంకాల పరమేశ్వరి ఆలయం, బౌండ్ వీధిలో వెలసిన శ్రీ హను హనుమంతు లక్ష్మణ సీతా కోదండ రామ స్వామి, ఆలయాల్లో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఉభయ దాతలుగా వరలక్ష్మీ మురహరి నాయుడు, శ్రీధర్ వర్మ, ఇందు వెంకటేశా ఆర్ముగం ఆచారి వారి కుటుంబ సభ్యులు, ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు, కమిటీ సభ్యులు భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## మిథున్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని దిగుపల్లి పంచాయతీ కొల్లింపల్లి క్రాస్ వద్ద గల వైయస్సార్ విగ్రహం వద్ద రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకాన్ని చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి ప్రసంగిస్తూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైసిపి అగ్రనేతులపై కక్ష సాధింపు చర్యలు చేస్తుందన్నారు. స్కామే లేని లిక్కర్ లో రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డిని అన్యాయంగా కేసులో ఇరికించారన్నారు. ఎప్పటికైనా ధర్మం గెలుస్తుందని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారని తన కుమారుడు కడిగిన ముత్యముల జైల నుంచి వస్తాడని ఆయన ఆనాడే చెప్పారన్నారు. అనంతరం కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గంగిరెడ్డి, షంషీర్, మండల ఉపాధ్యక్షుడు జంగాలపల్లి రమణ, బోయకొండ మాజీ చైర్మన్ శంకర్ నారాయణ ,మాజీ ఎంపీపీ రుక్మిణమ్మ, నియోజకవర్గ ఎస్టీ సెల్ మహిళా అధ్యక్షురాలు అనుప్రియ, శెట్టిపేట శంకరప్ప, రాజన్న వైసిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సూళ్లూరుపేట సంగాలమ్మ సేవలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** దేవీ నవరాత్రులు సందర్భంగా సూళ్లూరుపేట చెంగాలమ్మ అమ్మవారిని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక్ శ్రీనివాసులు కుటుంబ సభ్యులు అమ్మవారిని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అధికారులు అమ్మవారి శేష వస్త్రం సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# నియోజకవర్గ అభివృద్ధి చూసి ఓర్వలేకనే విమర్శలు

## - ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్



**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే వైకాపా నాయకులు సోషల్ మీడియాలో తమపై విమర్శలు చేస్తున్నారని చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మంగళవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈనెల 25వ తేదీ చిత్తూరు నగరం మురుకంబట్టు సమీపం నందు గల నగర వణం లో మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తి తెలుగుదేశం కార్యకర్త అని అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. వాస్తవానికి ఆ వ్యక్తి వైకాపా పార్టీలో గత ఐదు సంవత్సరాలుగా ఉంటూ చిత్తూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి విజయానంద రెడ్డి తో పలు కార్యక్రమాలలో పాల్గొన్న సన్నివేశాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయని, ఆయనతో ఉన్న ఫోటోలను మీడియా ముందు ఉంచారు. నియోజకవర్గంలో జరిగే అవాంచిత సంఘటనలకు ఎమ్మెల్యే కారణమంటూ వైకాపా నాయకులు అసత్య ప్రచారం చేయడం సబబు కాదన్నారు. నియోజకవర్గం లోని ప్రజలు అంత గమనిస్తున్నారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నియోజకవర్గం లో అభివృద్ధి పనులు సరా వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మొదలియార్ సంఘం చైర్మన్ త్యాగరాజన్, చిత్తూరు నియోజకవర్గ అధ్యక్షుడు నవీన్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు లీలావతి, టిడిపి నాయకులు లోకేష్, కార్పొరేటర్ నవీన్ ఇతర తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## బెస్త కుల సంక్షేమం అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ గా తిరుమగల్



**కుప్పం,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ బెస్త కుల డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా శ్రీమతి తిరుమగళ్ ప్రకాష్ ను నియమిస్తూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.మున్సిపల్ పరిధిలోని 14 వార్డుకు చెందిన తిరుమగల్ ప్రకాష్ కౌన్సిలర్ అభ్యర్థిగా గత ప్రభుత్వంలో అనేక సమస్యలను ఎదుర్కొని అనేక పోరాటాలు చేసింది.తెలుగుదేశం పార్టీలో చురుగ్గా ఉంటూ.. ఏ కార్యక్రమం జరిగిన ముందుంటూ అధినేత ఆదేశాలను అనుసరిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేసిన ఆమెసేవలను గుర్తిస్తూ ఆంధ్రప్రదేశ్ బెస్త కుల డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా అవకాశం కల్పించింది. తనకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునయుడుకు, మంత్రి నారా లోకేష్ లకు కృతజ్ఞతలు తెలిపింది. సహకరించిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కు, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నంకు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజలు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

## మహాదుర్గగా కనకదుర్గ

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్ :** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆశ్వయుజ మాసం శుద్ధ అష్టమిని పురస్కరించుకుని మంగళవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన కనకదుర్గ అమ్మవారు శ్రీ మహాదుర్గగా భక్తులకు దర్శనమిచ్చారు. వేదం దక్షిణ కాళికాదేవి ఆలయంలో అమ్మవారు వనదుర్గగా, పానగల్లులో వెలసిన పొన్నాలమ్మ, బహదూర్ పేట నల్లగంగమ్మ, బీపీ అగ్రహారం చిన్న గంగమ్మ, పెద్ద గంగమ్మ, భాస్కరపేట శ్రీ చాముండేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారు శ్రీ దుర్గాదేవిగా భక్తులకు అభయ ప్రదానం చేశారు. ఏడు గంగమ్మల ఆలయంలో వెలసిన అమ్మవారు సిద్ధిధాత్రిగా కనిపించారు. కనకాచలంపై వెలసిన కనకదుర్గ అమ్మవారికి విశేష అభిషే కాలు, పూజలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వ రాలయంలో బొమ్మలకొలువులో అమ్మవారికి, ముత్యాలమ్మ గుడి వీధిలో వెలసిన ముత్యాలమ్మకు ప్రత్యేక అలంకరణలు చేశారు.






## దుర్గాదేవిగా అలరించిన వైష్ణవి మాత : ఘనంగా సామూహిక చండీ హోమం

**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** మండలంలోని పుదిపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో దేవీ నవరాత్రుల్లో తొమ్మిదవ రోజున దుర్గాదేవి అలంకారంలో దర్శనమిచ్చిన వైష్ణవి దేవి దుర్గాష్టమి సందర్భంగా అమ్మవారి సన్నిధిలో సామూహికంగా చండీ హోమం ప్రత్యంగిరా హోమం లక్ష్మీ హోమం వేద పండితులు విశ్వనాథ్ శాస్త్రి గారిచే ఎంతో ఘనంగా జరిగాయి. పీలేరు,మదనపల్లి, పలమనేరు, పుంగనూరు,చౌడేపల్లి, రామసముద్రం,చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారి హోమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. ఆలయ అర్చకురాలు శ్రావణి ఉదయమే అమ్మవారికి పంచామృత అభిషేకం చేసి అనంతరం భక్తులకు దుర్గాదేవి అలంకారంలో దర్శన భాగ్యం కల్పించారు. ఈరోజు ఉభయదారులుగా పలమనేరు కు చెందిన ఉమాశంకర్ ధర్మపత్ని రజిత, మునిరత్నం రెడ్డి ధర్మపత్ని గీత, పుంగనూరు కు చెందిన వేణు ధర్మపత్ని శిల్ప, తెల్ల నీళ్లపల్లి కి చెందిన శంకర్ రెడ్డి ధర్మపత్ని శంకరమ్మ, బిల్లేరుకు చెందిన ఆనందాచారి ధర్మపత్ని రత్నమ్మ పుదీపట్లకు చెందిన ఆంజప్ప ధర్మపత్ని అంజమ్మ ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.




# స్వచ్ఛ కుప్పం సాధనకు ప్రజలు సహకరించాలి

**అలరించిన స్వచ్ఛోత్సవం కార్యక్రమాలు**

**అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు**

**మన చెత్త మన బాధ్యత..స్వచ్ఛత అందరి బాధ్యత**

**కుప్పాన్ని స్వచ్ఛ కుప్పం - స్వర్ణ కుప్పం చేయడమే లక్ష్యం**

**ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్.**





**కుప్పం,మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యమని,స్వచ్ఛ కుప్పం సాధనకు ప్రజలు సహకరించాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మణిరత్నం లు కోరారు. మంగళవారం స్వచ్ఛత హి సేవా అనే కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే అవగాహన కార్యక్రమాలు, నృత్యాలు చేపట్టారు. కుప్పం బస్టాండ్ కూడలి వద్దకు చేరుకొని విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు,నృత్యాలు చేపట్టారు.స్వచ్ఛత హి సేవ పేరుతో వేసిన మహాత్మా గాంధీ చిత్రం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

అనంతరం క్యాండిల్స్ తో దీపాలు వెలిగించి మన చెత్త మన బాధ్యత అంటూ నినాదాలు చేశారు.సాంస్కృతిక కార్యక్రమాలు అనంతరం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 40 ఏళ్లుగా ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గం తీర్చిదిద్దేందుకు అహర్నిశల కష్టపడుతున్నారని అందుకు అనుగుణంగా తామంతా కలిసికట్టుగా పనిచేస్తున్నట్లు వివరించారు.ఇప్పటికే హంద్రీనీవానీళ్లు తెచ్చి కుప్పం చెరువులు పొలాలను సస్యశ్యామలం చేశామని ఇది చంద్రబాబు పనితనానికి నిదర్శనమన్నారు.కుప్పంలో అయితే పారిశుద్ధ్యం పనులు అద్భుతంగా జరుగుతుందని కమిషనర్ శ్రీనివాసరావును కొనియాడారు. ఇదే పనులను కొనసాగించాలని అభినందించారు. దీనికి కుప్పం జనం సైతం సహకరించి అభివృద్ధి లో పాలుపంచుకోవాల న్నారు. ప్రతి ఒక్కరూ అధికారులు నాయకులు చేపట్టే కార్యక్రమాలకు మద్దతు ఇచ్చి సహకరించాలని కోరారు. ఇంతటి అద్భుత పథకాలు పనులు చేపడుతున్న చంద్రబాబుకు ఎప్పటికీ కుప్పం జనం రుణపడి ఉన్నారని భవిష్యత్తులో కూడా తమ సంపూర్ణ మద్దతు చంద్రబాబు నాయుడుకు ఇవ్వాలని కోరారు.

**కుప్పంను అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యం:**
**- మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు.**

ప్రజలు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను విధిగా పాటించాలని సూచించారు.స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు అవ్వాలని కోరారు. కుప్పం మున్సిపాలిటీని అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామన్నారు. రాష్ట్రంలో కుప్పం మున్సిపాలిటీని ' స్వచ్ఛత హి సేవ 'కార్యక్రమంలో కడపిడి వికాస్ మరమత్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, పి.ఎస్ మునిరత్నం ల సలహా సూచనలతో కుప్పం మొదటి ర్యాంక్ ను సాధించేలా కృషి చేస్తున్నామని మున్సిపల్ కమిషన్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. తడి-పొడి చెత్తతో పాటు ప్రమాదకర చెత్తగా వేరుచేసి పారిశుధ్య వాహనాలకు అందజేయాలని కోరారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్కు స్వస్తిచెప్పి పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు.ప్రతి ఇంటి దగ్గరకు ఆటో, రిక్షా చెత్తను సేకరించడానికి వస్తుందని ప్రజలు చెత్తను నేరుగా ఆటో, రిక్షాకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, రెస్కో చైర్మన్ ప్రతాప్, కౌన్సిలర్లు సోము శేఖర్, జుమ్ దాము, జాకీర్ అహ్మద్,సురేష్ కుమార్, ఎం.ఆర్.సురేష్, డాక్టర్ వెంకటేష్, కొత్తపేట ఇంచార్జ్ (అప్పు ముఖేష్),సతీష్ కుమార్, వేడి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు నాయకులు పాల్గొన్నారు.

## ఆకట్టుకుంటున్న బొమ్మల కొలువు



**పలమనేరు మేజర్ న్యూస్** దసరా సందర్భంగా సాయి గార్డెన్ సిటీ లోని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి కళామందిరం పక్కనగల సోమశేఖర్, సరస్వతి దంపతులు తమ ఇంటిలో బొమ్మలకొలువు ఏర్పాటు చేశారు. వందలాది బొమ్మలతో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువును పలువురు సందర్శించి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దుర్గాష్టమి సందర్భంగా వారి ఆహ్వానం మేరకు బొమ్మల కొలువును సందర్శించిన తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్ష కార్యదర్శులు పి. తులసినాథం నాయుడు, పుష్ప మాట్లాడుతూ... మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా బొమ్మల కొలువు ఏర్పాటు చేసిన వారిని అభినందించారు.

## సిద్ధి వినాయక స్వామి కుంభాభిషేకంనకు ఆహ్వానం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి ఎస్.డి.కె. నగర్ నాగాలమ్మ వీధిలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ సిద్ధి వినాయక స్వామి విగ్రహ ప్రతిష్ట మరియు కుంభాభిషేకం కార్యక్రమానికి ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ సభ్యులు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులుకి అందజేశారు. ఈ వరసిద్ధి వినాయక స్వామి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచారానికి పాల్పడిన వ్యక్తి టిడిపి కార్యకార్తె

### చిత్తూరు వైకాపా ఇన్చార్జి విజయానంద రెడ్డి

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్.** మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తి తెలుగుదేశం పార్టీ కార్యకర్తని చిత్తూరు వైకాపా ఇన్చార్జి విజయానంద రెడ్డి మంగళవారం వైకాపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. తాము అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిని ఎన్నికల మునిపే పార్టీ నుంచి తొలగించామన్నారు. అతనిని తెలుగుదేశం పార్టీ నాయకులు అక్కున చేర్చుకుని పార్టీ సభ్యత్వం ఇచ్చిన ఫోటోలను మీడియా ముందు ఉంచారు. ఈ విలేకరుల సమావేశంలో మొదలియా సంఘం రాష్ట్ర నాయకులు జ్ఞాన జగదీష్, వైకాపా నాయకులు గాయత్రి దేవి, కెపి శ్రీధర్, మధు ఇతర వైకాపా నాయకులు పాల్గొన్నారు.



## సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల ఘటన మళ్లీ పునరావృతం కాకూడదు

### తిరుపతి జిల్లా పోలీసు యంత్రాంగం హెచ్చరిక

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా పోలీసులు విద్యార్థుల రక్షణ, భద్రత కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నామని తెలుపుతూ సోషల్ మీడియాలో ఇటీవల ఒక వీడియో వైరల్ అవుతోంది. ఇందులో సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల హాస్టల్‌లో ఆరుగురు సీనియర్ విద్యార్థులు ఒక జూనియర్ విద్యార్థిపై దాడి చేసిన ఘటనగా ప్రచారం జరుగుతోంది. ఈనెల 20వ తేదీన హాస్టల్ ప్రాంగణంలో ఒక విద్యార్థిని విషయంలో విద్యార్థుల మధ్య వివాదం చెలరేగి దాడి జరిగింది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే పోలీసులు తక్షణ చర్యలు చేపట్టి, ఘటనలో పాల్గొన్న విద్యార్థులను గుర్తించి నారాయణవనం పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నం. 84/2025 కింద కేసు నమోదు చేశారు.ఈ ఘటనలో పాల్గొన్నవారు ఆరుగురు పాలిటెక్నిక్ విద్యార్థులు (అందరూ మైనర్లు)గా గుర్తించబడి, వారిపై చట్టపరమైన చర్యలు ప్రారంభించబడ్డాయి. అంతేకాక, సంబంధిత విద్యార్థులను కళాశాల యాజమాన్యం సస్పెండ్ చేసింది. ప్రస్తుతం కేసుపై పోలీసులు విస్తృత దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

**విద్యార్థినీ విద్యార్థులకు పోలీసుల సూచనలు...** హాస్టల్ లేదా కళాశాలలో ఎలాంటి వేదింపులు, ర్యాగింగ్ లేదా హింసాత్మక సంఘటనలు జరిగినా వెంటనే వార్డెన్, కళాశాల యాజమాన్యం లేదా సమీప పోలీసులకు సమాచారం ఇవ్వాలి, తల్లిదండ్రులు పిల్లలతో తరచూ మాట్లాడి వారి హాస్టల్ పరిస్థితులు తెలుసుకోవాలి. అనుమానాస్పద పరిస్థితులు గమనించినప్పుడు వెంటనే కళాశాల లేదా పోలీసులను సంప్రదించాలి. కళాశాల యాజమాన్యం హాస్టల్‌లో కళాశాల ప్రాంగణంలో పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలి. ర్యాగింగ్ నిరోధక కమిటీని చురుకుగా ఉంచి, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. అవసరమైన చోట సీసీటీవీ కెమెరాలు, సెక్యూరిటీ సిబ్బంది ద్వారా నిరంతర నిఘా ఉంచాలి. ర్యాగింగ్‌పై ఏ సమాచారం ఉన్నా వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలి. ఎమర్జెన్సీ కాంటాక్టులు ర్యాగింగ్ లేదా విద్యార్థులపై హింసకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే 112 లేదా 8099999977 (తిరుపతి కమాండర్ కంట్రోల్ నెంబర్)కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు.

## ప్రజల్లో చైతన్యం రావాలి... జీఎస్టీ ప్రయోజనాలు తెలుసుకోవాలి





**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** 2.0 సంస్కరణల ప్రయోజనాల భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న "సూపర్ - సూపర్ సేవింగ్స్" ఒక నెలపాటు ఉత్సవాలలో భాగంగా, మొదటి వారపు కార్యక్రమాల కొనసాగింపులో, బాలాజీ తిరుపతి జిల్లాలోని 6 సర్కిల్స్‌లోని కమర్షియల్ టాక్స్ శాఖ అధికారులు, జిల్లా కోఆర్డినేటర్ ఛాంపియన్‌షిప్ శుభమ్ బన్సాల్, తిరుపతి జిల్లా మానిటరింగ్ అధికారి శర్మ, అదనపు కమిషనర్ నోడల్ అధికారి కె. నాగేంద్ర, అదనపు కమిషనర్ ఆధ్వర్యంలో, అన్ని జిల్లా స్థాయి అధికారులు, మునిసిపల్ కమిషనర్లు, గ్రామ సచివాలయం వార్డు సచివాలయం సిబ్బందితో సమన్వయంతో క్రింది కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

**సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమాలు...** పట్టణ, గ్రామ సచివాలయ సిబ్బంది, వార్డు సభ్యులు, కార్యాలయ సిబ్బందితో గూడూరు సర్కిల్‌లోని కోట మండలంలో తిరుపతి ఆర్.సి.రోడ్డు పరిసర ప్రాంతంలో నిర్వహించబడ్డాయి.

**అవగాహన కోసం దుకాణాల సందర్శన...** గూడూరు సర్కిల్‌లోని కోట మండలంలో, చంద్రగిరి మండలంలో, తిరుపతి బైరాగిపట్టెడ ప్రాంతంలో ఉన్న వివిధ షాపులు, సంస్థలను సందర్శించి, ధరల తగ్గింపు అంశాలపై ఫ్లెక్సీలు ప్రదర్శించవలసిందిగా సూచించారు. ధరల తగ్గింపు ప్రదర్శనపై పాంప్లెట్‌లు కోట మండలంలోని గూడూరు సర్కిల్, తిరుపతి నగరంలోని కొన్ని ప్రాంతాలలో పంపిణీ చేయబడ్డాయి.

**ప్రాక్టికల్ ధరల ప్రదర్శన ఎగ్జిబిషన్...** తిరుపతి-2 సర్కిల్ అసిస్టెంట్ కమిషనర్, తిరుపతి మునిసిపల్ కమిషనర్, డిప్యూటీ మునిసిపల్ కమిషనర్ కలిసి, కరకంబాడి రోడ్డులోని వివిధ దుకాణాలలో వస్తువుల ధరల్లో మార్పులపై ప్రత్యక్ష ప్రదర్శన, ఎగ్జిబిషన్ నిర్వహించారు.

**గృహస్థాయి అవగాహన కార్యక్రమం...** వినియోగదారుల అవగాహన కోసం, తిరుపతి పట్టణంలోని కరకంబాడి రోడ్ నందకం అపార్ట్మెంట్స్ పరిసరాలు, సుబ్బారెడ్డి నగర్ ప్రాంతాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.






# శ్రీవారి బ్రహ్మోత్సవాల దృశ్యమాలిక









## శ్రీవారి ఆలయంలో స్నపన తిరుమంజనం







## చంద్రప్రభ వాహనంపై శ్రీవారు









## శ్రీవారి కళ్యాణోత్సవానికి భారీగా ఏర్పాట్లు

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మండల పరిధిలోని పరమసముద్రం శ్రీబెటరాయ కొండపై టీటీడీ ఆధ్వర్యంలో అక్టోబర్ 4 నిర్వహించే శ్రీవారి కళ్యాణోత్సవానికి భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి సుమారు 40 వేల మంది భక్తులు హాజరు కానున్నట్లు సమాచారం.ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేకంగా పార్కింగ్ వసతిని కల్పిస్తున్నారు.

## స్వచ్ఛ కుప్పం మనందరి బాధ్యత :ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం,మేజర్ న్యూస్:** స్వచ్ఛ కుప్పం స్వర్ణకుప్పం ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని ఎమ్మెల్సీ శ్రీకాంత్, ఏపీ ఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం లు పేర్కొన్నారు. కుప్పంలో మంగళవారం సాయంత్రం స్వచ్ఛ్ ఉత్సవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాండిల్ ర్యాలీ నిర్వహించి చెత్త వేయకు పాపం చేయకు అంటూ నినాదాలు చేశారు. రంగులతో వేసిన మహాత్మా గాంధీ చిత్రపటం వద్ద క్యాండిల్ గురించి స్వచ్ఛ కుప్పంకు సంపూర్ణంగా సహకరిస్తామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## అనంతపురంలో జరిగే కాపునాడు జోనల్ మహాసభను విజయవంతం చేయండి -కాపునాడు పిలుపు

**పలమనేరు మేజర్ న్యూస్:** నవంబర్ 2వ తేదీ జిల్లా కేంద్రమైన అనంతపురంలో జరగనున్న కాపునాడు జోనల్ స్థాయి మహాసభను జయప్రదం చేయవలసిందిగా కాపునాడు ప్రతినిధులు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. కాపునాడు జాతీయ అధ్యక్షులు గాళ్ళ సుబ్రహ్మణ్యం, రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ, కాపునాడు గౌరవ సలహాదారు గంగయ్య నాయుడు తదితరుల సారథ్యంలో జరుగుతున్న ఈ మహాసభకు రాయలసీమ జిల్లాల పరిధిలోని బలిజ, కాపులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సంఘీభావాన్ని తెలియజేయాలని వారు కోరారు. కాపునాడు తరపున పార్లమెంట్, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో నియమితులైన కాపునాడు ప్రతినిధులు ఆయా ప్రాంతాల్లోని బలిజ కుల సంఘాల వారిని సంప్రదించి వారి సలహా సూచనలను పరిగణన తీసుకుని, పరస్పర సమన్వయంతో జోనల్ మహా సభను విజయవంతం చేయడానికి కృషి చేయాలని వారు పిలుపు నిచ్చారు. రాష్ట్ర కాపునాడు అధ్యక్షులు రామకృష్ణ, యువ కపునాడు అధ్యక్షులు పూల చైతన్యలు ఈ మేరకు ప్రకటన చేశారు. దీనికి సంబంధించిన కార్యాచరణ పై చర్చించడానికి సోమవారం మధ్యాహ్నం పలమనేరులోని ఓ ప్రైవేట్



ఫామ్ హౌస్ నందు కాపునాడు ప్రతినిధులు సమావేశమై చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉగ్రణం సోమశేఖర్ నాయుడు, రాష్ట్రసంయుక్త కార్యదర్శి డాక్టర్ జనార్ధన్, జిల్లా కాపునాడు అధ్యక్షులు రెడ్డి భాస్కర్, నియోజకవర్గ అధ్యక్షులు హరి, కొండయ్య, ఏ.వి రమణ, వెంకటాచలం, డాక్టర్ మంజుల, వినోద్ కుమార్, విజయ్, హరి, సెందిల్, రమేష్, వేనన్న, జిల్లా మీడియా కోఆర్డినేటర్ పి శ్యామ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## నవధాన్యాల సాగుతో అధిక ఆదాయం

**రొంపిచెర్ల మేజర్న్యూస్:** నవధాన్యాల సాగుతో అధిక ఆదాయం పొందవచ్చని ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వాసు తెలిపారు. మంగళవారం రొంపిచెర్ల మండలంలోని రొంపిచెర్ల



గ్రామపంచాయతీ, వారణాసి వారి పల్లెకి చెందిన మహిళా రైతు యమునా మామిడి తోటలో 20 రకాల నవధాన్యాలు వేసుకోవడం జరిగిందన్నారు. గత మూడు సంవత్సరాలుగా ఈపీఎండీఎస్ పద్ధతిని పాటించడం వల్ల మామిడి దిగుబడి పెరగడం జరిగింది. అలాగే నవధాన్యాల సాగుతో అధిక దిగుబడులు కూడా సాధించడం జరిగిందన్నారు. అలాగే నవధాన్యాల పంటను పశువులకు మేతగా వాడుకోవడం వలన పాలలో వెన్న శాతం పెరిగి మంచి ఆదాయం వస్తుందని తెలిపారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా అధిక దిగుబడులు సాధించడం జరిగిందని, ఉపయోగాల గురించి ప్రాజెక్టు మేనేజర్ వాసు కి మహిళా రైతు తెలపడం జరిగిందన్నారు. అలాగే నవధాన్యాల పంటలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంటి రమేష్, పీఆర్పీ రెడ్డమ్మ, ఎల్2 కోమల, ఐసీఆర్పీ లు వీ.ఆర్.అనంతలక్ష్మి, పి. సుధారాణి, శ్రీహరి పాల్గొనడం జరిగింది.